# ప్రభుత్వ వైద్యంపై ప్రజల విశ్వాసమే మా గర్వకారణం

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సత్కారం



చర్ల, జూలై 1: (వుదయం ప్రతినిధి) డాక్టర్స్ డే సందర్భంగా చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో సేవలందిస్తున్న వైద్యులను చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీను, మీడియా మిత్రులు ఘనంగా సత్కరించారు. వైద్యులకు శాలువాలు కప్పి, మిఠాయి అందజేసి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇర్పా శ్రీను మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి రోజురోజుకూ పెరుగుతున్న రోగుల సంఖ్య ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న అపారమైన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నందువల్లే ప్రజలు పెద్దఎత్తున ఇక్కడికి వస్తున్నారని పేర్కొన్నారు. వైద్యులు అంకితభావంతో సేవలందిస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నారని, అదే కొనసాగాలని ఆకాంక్షించారు. ఒకప్పుడు చిన్న చిన్న చికిత్సల కోసం కూడా భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం స్థానికంగానే మెరుగైన వైద్యం అందుబాటులో ఉండటం సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమతెరలు వినియోగించాలని, కాచి చల్లార్చిన నీరే తాగాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ లేదా డీజిల్ పోయడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్స్ డే సందర్భంగా తమ సేవలను గుర్తించి ఘనంగా సత్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనుకు, మీడియా మిత్రులకు వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిటాల సంతోష్, మీడియా మిత్రులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కనీస వేతనం అమలు చేయాలని సెక్రటరీలకు వినతిపత్రం



పినపాక జూలై: 1వుదయం ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐఏడబ్ల్యూయూ , సీఐటీయూ , ఏఐకేఎస్ ఆధ్వర్యంలో నాయకులు పినపాక మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 600 కనీస వేతనం అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి పనిదినాలను పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయానికి ఎరువుల సబ్సిడీలను పునరుద్ధరించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి అనుకూలంగా తక్షణ చర్యలు చేపట్టాలని, లేకుంటే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మడివి రమేష్, ఏఐఏడబ్ల్యూయూ, సీఐటీయూ, ఏఐకేఎస్ నాయకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలకు వీడ్కోలు.. అంకితభావానికి అభివందనం"

## పంచాయతీరాజ్ డీఈఈ దాడిపల్లి మనోహర్‌కు ఘన సన్మానం

## "నిబద్ధత, నిజాయితీతో సేవలందించిన అధికారి" - సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నివేదిత



సూర్యాపేట, జులై 1 వుదయం ప్రతినిధి విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో సేవలందించిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి కొనియాడారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన్నెం సదాశివారెడ్డి ఫంక్షన్ హాల్‌లో పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాడిపల్లి మనోహర్ పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్వోత్తమ్ రెడ్డి, చైర్‌పర్సన్ నివేదిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "దాడిపల్లి మనోహర్ తన ఉద్యోగ జీవితమంతా అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారు. పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధికి, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేశారు. ఆయన సేవలు యువ అధికారులకు స్ఫూర్తిదాయకం" అని ప్రశంసించారు. పదవీ విరమణ అంతం కాదు. మనోహర్ గారు తన అనుభవంతో ఇకపై కూడా సమాజానికి సేవలందించాలని కోరుకుంటున్నాం"లి అని సర్వోత్తమ్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం దాడిపల్లి మనోహర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చ. రాజేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురం పంచాయతీలో అభివృద్ధి దిశగా అడుగులు



చర్ల, జూలై 1: (వుదయం ప్రతినిధి) చర్ల మండల పరిధిలోని లింగాపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ గుగులోతు మంగ, ఉప సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో పాడైపోయిన తాగునీటి బోర్లను మరమ్మతు చేయడంతో పాటు, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని లింగాపురం పంచాయతీ ప్రస్తుతం కొత్త పాలకవర్గం నాయకత్వంలో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్యను పరిష్కరించడం, కాల్వలను శుభ్రపరచడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడం వల్ల దోమల వ్యాప్తి, అంటువ్యాధుల ప్రమాదం తగ్గుతుందని అధికారులు, గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని వెల్లడించారు. లింగాపురం పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కొత్త పాలకవర్గం పరిష్కరిస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదే విధంగా గ్రామ అభివృద్ధికి మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని ప్రజలు కోరారు.

# బీకేఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: వంగవీటి రామారావు



కోదాడ జూలై 1(వుదయం) విద్య, క్రీడాభివృద్ధికి బద్ధం కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ (బీకేఆర్) అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం కోదాడ మండలం కొమరబండ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బద్దం భద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య, క్రీడా రంగాల్లో తమ వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కౌన్సిలర్ మామిడి రామారావు, మత్స్యశాఖ సొసైటీ వైస్ చైర్మన్ దేవపొంగు మత్తయ్య, డైరెక్టర్లు బత్తుల కిట్టు, నాగులు, మహంకాళి సీతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు తుంగలో తొక్కి వ్యాపారం చేస్తున్న స్కూళ్లు

## విద్యార్థుల ప్రాణాలకు రక్షణేది? అధికారులు స్పందించాలి: విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్ గౌడ్



సూర్యాపేట, జులై 1: (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల బస్సులు నడుపుతున్నారని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "సూర్యాపేట జిల్లాలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడవాల్సి ఉన్నా, అవేవీ పాటించకుండా యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా నడిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా, కనీస జాగ్రత్తలు తీసుకోకుండా బస్సులు నడుపుతున్నారు"లి అని వినయ్ గౌడ్ ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థి జన సమితి చేసిన అధ్యయనంలో దిగ్భ్రాంతికర వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని ఆయన వివరించారు. కండిషన్ లేని బస్సులను గ్రామాలకు పంపడం వల్ల చాలా చోట్ల రోడ్లపైనే బస్సులు ఆగిపోతున్నాయి. దీంతో విద్యార్థులు గంటల తరబడి ఎండలో, వానలో ఇబ్బంది పడుతున్నారు. ఇది మా అధ్యయనంలో స్పష్టంగా తేలింది"అని వినయ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. "బ్రేక్ ఇన్స్పెక్టర్లు, ప్రో ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించాలి. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. చిన్నారుల భద్రతే ముఖ్యం" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు వామరీశ్వర్ సింగ్, జిల్లా నాయకులు దినేష్ నాయక్, పట్టణ బాధ్యులు చంటి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రీల పనిబంద్ ప్రారంభం.. జూలై 7 వరకు సమ్మె



నల్గొండ నిర్మాణ రంగ కార్మికుల తాపీ మేస్త్రీల స్క్వేర్ ఫీట్ రేట్లు, కూలీ రేట్ల పెంపు కోసం జూలై 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న పనిబంద్‌ను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ పట్టణంలోని లతీఫ్ దర్గా మెట్ల వద్ద ఐఎన్‌టీయూసీ--ఏఐటీయూసీ--సీఐటీయూ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. సలీం మాట్లాడుతూ, తాపీ మేస్త్రీల స్క్వేర్ ఫీట్ రేట్లు, నిర్మాణ కార్మికుల కూలీ రేట్ల పెంపు కోసం ఈ పనిబంద్ చేపట్టామని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు ఈ ఉద్యమానికి మద్దతు తెలపాలని, కార్మికులు ఐక్యంగా ఉండి న్యాయమైన రేట్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, 55 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ. 9 వేల పెన్షన్ ఇవ్వాలని, సహజ మరణం చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు మళ్లించకుండా, నేరుగా వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కార్మికులందరూ ఐక్యంగా ఉండి రేట్ల పెంపు సాధించుకోవాలని సూచించారు. వెల్ఫేర్ బోర్డు నిధులను సీసీఎస్ పరీక్షల పేరుతో ప్రైవేట్ సంస్థలకు మళ్లిస్తున్నారని ఆరోపిస్తూ, భవిష్యత్తులో వెల్ఫేర్ బోర్డు పరిరక్షణ కోసం జరిగే పోరాటాల్లో నిర్మాణ కార్మికులంతా ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి అవుట రవీందర్, బీసీడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షుడు పోలే సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు గుండె రవి, రేవెల్లి యాదయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి. మొయిన్, సోలిపురం సాంబిరెడ్డి, పోతపాక సహదేవులు, ఎం.డి. గౌస్, బీసీడబ్ల్యూ పట్టణ నాయకులు సాగర్ల మల్లయ్య, తాలూకా వెంకన్న, జెరిపోతుల యాదయ్య, కట్ట గోవర్ధన్, హరి సుబ్బారావు తదితరులతో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందిన నిర్మాణ కార్మికులు కూడా పాల్గొన్నారు.

# ఈ దుస్థితి ఎన్నాళ్లు?

## చిన్నపాటి వర్షానికే జలమయం..

## బాటసారులకు శాపంగా మారిన ప్రధాన రహదారి



చర్ల :జులై 1, (వుదయం ప్రతినిధి) చర్ల మండల కేంద్రంలోని అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికే చెరువును తలపించేలా మారుతోంది. మండల కార్యాలయం, మార్కెట్ కమిటీ, ప్రభుత్వ కళాశాల, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే ఈ మార్గంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో నిత్యం వందలాది మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ రోడ్డు సక్రమంగా ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఈ మార్గంలో నడవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే పలువురు గుంతల్లో కాలు జారి పడిపోయి గాయపడిన సంఘటనలు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది. వాహనదారుల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. నీటిలో కనిపించని గుంతల్లో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వర్షానికే ఈ పరిస్థితి ఉంటే, రానున్న భారీ వర్షాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం గతంలో ఈ ప్రాంతంలో వర్షపు నీరు వెళ్లేందుకు కాలువ ఉండేది. అయితే కాలక్రమేణా ఇళ్ల యజమానులు తమ ఇళ్ల ముందు మట్టిని ఎత్తుగా పోసుకోవడంతో కాలువ మూసుకుపోయింది. దీంతో రహదారి దిగువకు మారి వర్షపు నీరంతా రోడ్డుపైనే నిలిచిపోతోంది. వారాల తరబడి నీరు నిల్వ ఉండటంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నీటితో అవి కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి నిల్వ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, కాలువలను పునరుద్ధరించి రహదారిని మరమ్మతు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మరో ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సేవకు నమనం

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం




సూర్యాపేట జూలై 1 (వుదయం ప్రతినిధి) ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సేవ అందిస్తున్న వైద్యులు సమాజానికి నిజమైన ఆదర్శమని లయన్స్ క్లబ్ హాస్పిటల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు యాద కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 20వ వార్డు జమ్మిగడ్డలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఊర రామ్మూర్తి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ జశ్వంత్, డాక్టర్ తోట కిరణ్, డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ సుమలను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యులు తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. వారి నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ చికురి కృష్ణ, ట్రెజరర్ మిర్యాల వెంకటేశ్వర్లు, వి.డి.జి.-2 గుడిపూడి వెంకటేశ్వరరావు, ఆర్‌సి తోట శ్యామ్, జెడ్‌సి మిర్యాల సుధాకర్,జిల్లా జాయింట్ సెక్రటరీ బండార్ రాజా, సర్వీస్ చైర్‌పర్సన్ కుమ్మరికుంట్ల లింగయ్య, బీఓపీ సభ్యుడు బైరు వెంకన్న గౌడ్, ఫస్ట్ ఆర్‌సి కొండ సంతోష్, లయన్ సభ్యుడు హరి, జాయింట్ సెక్రటరీ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య చూపిన హరితబాటలో ప్రతి ఒక్కరూ నడవాలి... పచ్చదనమే భావితరాలకు అమూల్యమైన వారసత్వం



భద్రాచలం, జూలై 1 (వుదయం ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణ కోసం జీవితాంతం నిర్విరామంగా కృషి చేసి, లక్షలాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా "వనజీవి"గా చిరస్మరణీయుడైన పద్మశ్రీ దివంగత వనజీవి రామయ్య జయంతిని పురస్కరించుకుని గ్రీన్ భద్రాద్రి సంస్థ ఆధ్వర్యంలో భద్రాచలంలోని అభయాంజనేయ పార్కులో ఘనంగా నివాళులర్పిస్తూ హరిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం వివిధ రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు సభ్యులు, పర్యావరణ ప్రేమికులు సంకల్పం చేశారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణ కోసం వనజీవి రామయ్య చేసిన సేవలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఒక వ్యక్తి సంకల్పం ఉంటే సమాజంలో ఎంతటి మార్పునైనా తీసుకురాగలడని ఆయన జీవితం నిరూపించిందన్నారు. తన జీవితాన్ని చెట్లకే అంకితం చేసిన మహనీయుడి ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల క్షీణత, కాలుష్యం వంటి అనేక సమస్యలకు ప్రధాన కారణం అడవుల నాశనం, చెట్ల కొరతేనని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని పెద్ద వృక్షాలుగా పెంచేందుకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్క నాటడం ఒకరోజు కార్యక్రమం కాదని, అది తరతరాలకు మేలు చేసే మహాయజ్ఞమని అన్నారు. మనం నేడు నాటే ఒక మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, నీడ, ఆహారం, వర్షాలు, జీవవైవిధ్యాన్ని అందించే గొప్ప సంపదగా నిలుస్తుందని చెప్పారు. భద్రాచలం పుణ్యక్షేత్రం ఆధ్యాత్మికతతో పాటు పచ్చదనానికి కూడా ఆదర్శంగా నిలవాలని, ప్రతి కాలనీ, ప్రతి వీధి, ప్రతి పాఠశాల, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ప్రతి దేవాలయం, ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా మొక్కలు ఉండేలా గ్రీన్ భద్రాద్రి విస్తృత కార్యాచరణ చేపడుతోందన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ప్రకృతిని ప్రేమించే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రతి పాఠశాలలో హరిత క్లబ్బులు ఏర్పాటు చేసి మొక్కల సంరక్షణ బాధ్యతలను విద్యార్థులకు అప్పగిస్తే పర్యావరణంపై మరింత అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబం పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, శుభకార్యాలు, జయంతులు, వర్ధంతులు వంటి ప్రతి సందర్భాన్ని మొక్కలు నాటే పండుగగా మార్చుకోవాలని సూచించారు. మొక్కలను నాటి ఫోటోలు దిగడం మాత్రమే కాకుండా వాటికి నీరు పోయడం, కంచెలు ఏర్పాటు చేయడం, ఎండిపోకుండా సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని వివరించారు. వృక్షమిత్ర అవార్డు గ్రహీత డాక్టర్ గొళ్ల భూపతిరావు మాట్లాడుతూ, పర్యావరణాన్ని రక్షించడం అంటే మానవాళి మనుగడను రక్షించడమేనని అన్నారు. చెట్లు ఉన్నచోట జీవం ఉంటుందని, చెట్లు లేని ప్రాంతాల్లో భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ప్రకృతి మనకు ఎన్నో వరాలు అందిస్తోందని, మనం తిరిగి ప్రకృతికి ఇవ్వగలిగేది ఒక మొక్క మాత్రమేనని పేర్కొన్నారు. గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో వేలాది మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను హరిత ఉద్యమంలో భాగస్వాములను చేయనున్నట్లు చెప్పారు. కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, "ఒక్క వ్యక్తి--ఒక్క మొక్క", "ఒక్క కుటుంబం--ఐదు మొక్కలు", "ఒక్క గ్రామం--వెయ్యి మొక్కలు" అనే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వనజీవి సంపత్ శ్రీరంగం, పార్క్ కృష్ణ, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, మహిళలు, స్వచ్ఛంద సేవకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి "మొక్క నాటుదాం... భూమిని కాపాడుదాం", "పచ్చదనం పెంచుదాం... ప్రకృతిని రక్షిద్దాం", "వనజీవి రామయ్య ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్దాం", "భద్రాచలాన్ని హరిత భద్రాచలంగా తీర్చిదిద్దుదాం" అనే నినాదాలతో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.

# పాఠశాల వాహనాలపై ఆర్టీఓ ప్రత్యేక తనిఖీలు




కోదాడ జూలై 1(వుదయం) కోదాడలో పాఠశాల విద్యార్థులను తరలించే వాహనాలపై ఆర్టీఓ అధికారులు బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేశారు. ఆటో డ్రైవర్లు, యజమానులు వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించవద్దని, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. తల్లిదండ్రులతో సంప్రదించి అవసరమైతే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని పాఠశాల యాజమాన్యాలకు కోరారు. పిల్లల భద్రత దృష్ట్యా తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆర్టీఓ అధికారులు హెచ్చరించారు.

# పోలీస్ అంటే రక్షణ.. మళ్లీ నిరూపించారు"

### వాహనాల మధ్య చిక్కుకున్న వృద్ధుడిని కాపాడిన హోంగార్డ్ నరేష్



సూర్యాపేట, జులై 1; వుదయం ప్రతినిధి పోలీస్ మీ స్నేహితుడు" అన్న మాటను నిజం చేస్తూ సూర్యాపేట హోంగార్డ్ నరేష్ తన సమయస్ఫూర్తితో ఓ వృద్ధుడి ప్రాణాలు కాపాడారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సిగ్నల్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. కొత్త బస్టాండ్ వద్ద రెడ్ సిగ్నల్ పడగానే వాహనాలన్నీ ఆగిపోయాయి. ఆ సమయంలో ఓ వృద్ధుడు బస్టాండ్ లోపలికి వెళ్లేందుకు రోడ్డు దాటడానికి ప్రయత్నించాడు. అయితే సిగ్నల్ గ్రీన్ పడగానే ఒక్కసారిగా వందలాది వాహనాలు వేగంగా ముందుకు కదిలాయి. వయసు మీద పడడంతో వేగంగా నడవలేని ఆ వృద్ధుడు వాహనాల రద్దీలో మధ్యలో చిక్కుకుపోయాడు. ఎటు వెళ్లాలో తెలియక భయంతో బిక్కుబిక్కుమంటూ నిలబడిపోయాడు. ఆ సమయంలో అక్కడే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ నరేష్ ఈ దృశ్యాన్ని గమనించాడు. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే రోడ్డు మధ్యలోకి పరుగెత్తి, వాహనాలను చేతి సైగతో నిలిపివేశాడు. రద్దీగా వెళ్తున్న బస్సులు, కార్లు, ఆటోల మధ్య నుంచి వృద్ధుడిని సురక్షితంగా చేయి పట్టుకుని బయటకు తీసుకొచ్చాడు. అనంతరం ఆయనను బస్టాండ్ లోపలికి సురక్షితంగా చేర్చాడు. హోంగార్డ్ నరేష్ చేసిన ఈ సాహసాన్ని, మానవత్వాన్ని గమనించిన స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. "పోలీస్ అంటే కేవలం చట్టం కాదు, రక్షణ కూడా అని మళ్లీ నిరూపించారు. ఒక ప్రాణం కాపాడారు. నరేష్ గారికి హ్యాట్సాఫ్" అంటూ అక్కడికక్కడే అభినందించారు. కొందరు ఈ దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో నెటిజన్లు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. విధి నిర్వహణలో ఉండగానే మానవత్వం చాటుకున్న హోంగార్డ్ నరేష్‌ను పోలీస్ ఉన్నతాధికారులు కూడా అభినందించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం




గంగారం, మహబూబాబాద్: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యు డబ్ల్యూ జే ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఐ జే యూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి టి యు డబ్ల్యూ సభ్యత్వం తీసుకున్నారు. గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టి యు డబ్ల్యూ జే వేదిక కావాలని ఆకాంక్షించారు. ?జిల్లా నాయకుల హాజరు: ఈ కార్యక్రమానికిటి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమం కోసం ఇన్సూరెన్స్, వేధింపుల నుండి రక్షణ వంటి సమస్యలపై టి యు డబ్ల్యూ జే అండగా నిలుస్తుందనే నమ్మకంతో సభ్యత్వం తీసుకుంటున్నాం" అని తెలిపారు. ?గంగారం మండలంలో 100% అర్హులైన జర్నలిస్టులను లో చేర్పించడమే లక్ష్యమ ఈయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు బుర్కా యాదగిరి తెలిపారు. త్వరలోనే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేసి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ?నాయకుల హామీ: "జర్నలిస్టులపై దాడి జరిగితే అది ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తాం. ప్రతి సభ్యుడికి టీయూడబ్ల్యూజే అండగా ఉంటుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అందేలా చూస్తాం" అని జిల్లా నాయకులు హామీ ఇచ్చారు. ?పాల్గొన్నవారు: ?ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే సహాయ కార్యదర్శి రావుల ప్రశాంత్, నాయకులు యాకంబ్రం, సల్మాన్, వెంకటేష్, కర్ణాకర్ రెడ్డి, స్థానిక పత్రికా విలేకరులు అశోక్, భరత్, దేవేందర్, శ్రీధర్, సంతోష్, శేఖర్, రవీందర్, ఎస్కే లతీఫ్, బారవ్, సురేష్, ముతయ్య తదితరులు పాలొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి: సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) యథావిధిగా కొనసాగించాలని, నేటి నుంచి అమల్లోకి వస్తున్న వీబీ గ్రామ్‌జీ (ఎదీ+=ూవీ+) పథకాన్ని రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వామపక్షాల పోరాట ఫలితంగా గ్రామీణ పేదలకు 100 రోజుల ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి బదులుగా వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ అభియాన్ రూరల్ (ఎదీ+=ూవీ+) పేరుతో కొత్త విధానాన్ని తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కొత్త విధానంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలని నిబంధన పెట్టడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాష్ట్రాలు నిధులు సమకూర్చలేక పథకం అమలుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల కొత్త పథకాన్ని రద్దు చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, అలాగే పట్టణ ప్రాంతాలకూ ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాద శక్తులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, రైతు సంఘం జిల్లా నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోగుల నరసమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, పనస చంద్రయ్య, రుద్రాక్ష శేఖర్, భీమనపల్లి శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి:

సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) యథావిధిగా కొనసాగించాలని, నేటి నుంచి అమల్లోకి వస్తున్న వీబీ గ్రామ్‌జీ (ఎదీ+=ూవీ+) పథకాన్ని రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వామపక్షాల పోరాట ఫలితంగా గ్రామీణ పేదలకు 100 రోజుల ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి బదులుగా వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ అభియాన్ రూరల్ (ఎదీ+=ూవీ+) పేరుతో కొత్త విధానాన్ని తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కొత్త విధానంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలని నిబంధన పెట్టడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాష్ట్రాలు నిధులు సమకూర్చలేక పథకం అమలుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల కొత్త పథకాన్ని రద్దు చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, అలాగే పట్టణ ప్రాంతాలకూ ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాద శక్తులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ˘మిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, రైతు సంఘం జిల్లా నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోగుల నరసమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, పనస చంద్రయ్య, రుద్రాక్ష శేఖర్, భీమనపల్లి శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్లూమ్ కార్మికులందరికీ త్రిఫ్ట్ ఫండ్ పథకం వర్తింప చేయాలి

నల్లగొండ: అర్హత కలిగిన పవర్లూమ్ కార్మికులందరికీ త్రిఫ్ట్ ఫండ్ (పొదుపు) పథకంలో చేరే అవకాశం కల్పించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో డెవలప్‌మెంట్ అధికారి ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటీవల చేనేత, జౌళి శాఖ విడుదల చేసిన త్రిఫ్ట్ ఫండ్ అర్హుల జాబితాలో అనేక మంది అర్హులైన పవర్లూమ్ కార్మికుల పేర్లు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కిరాయి ఇళ్లలో నివసించే కార్మికులు తరచూ ఇళ్లు మారడం వల్ల అధికారులు విచారణకు వెళ్లిన సమయంలో ఇళ్లు తాళం వేసి ఉండటంతో, వారిని అనర్హులుగా గుర్తించిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అందువల్ల అధికారులు మరోసారి దరఖాస్తులు స్వీకరించి, అర్హులపై పునర్విచారణ చేపట్టి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పవర్లూమ్ రంగంలో పనిచేసే కార్మికులతో పాటు అనుబంధ వృత్తుల కార్మికులందరికీ కూడా ఈ పొదుపు పథకాన్ని వర్తింప చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పవర్లూమ్ కార్మికులు రూ.1,200 పొదుపు చేస్తే ప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని జమ చేస్తోందని, చేనేత కార్మికులకు అమలవుతున్న విధానంలా ప్రభుత్వం రూ.2,400 జమ చేసేలా పథకాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంజి నాగరాజు, చంద్రయ్య, బుచ్చిరాములు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మంవుదయంబ్యూరో, జూలై – 1: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 15 రోజులు కీలకమని, ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 95.78 శాతం పూర్తయినట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నూతి సత్యనారాయణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, కోడిరెక్క ఉమాశంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వంచిస్తే మూల్యం చెల్లించక తప్పదు




ఖమ్మం వుదయం ఈరోజు జూలై 1: పేదలను వంచిస్తే ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు హెచ్చరించారు. నివాస స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని పాలకులు పేదల పట్ల కక్ష సాధింపు ధోరణిని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఎన్నికల సందర్భంగా –ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలను విస్మరించిన కారణంగానే ప్రజలు తిరస్కరించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా "అదే పంథాను అవలంభిస్తుందని ఆరోపించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివాస స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న వారి పట్ల కక్ష సాధింపు ధోరణిలో బుల్ డోజర్లతో కూల్చివేస్తున్నారని తెలిపారు. కనీస మానవత దృక్పథం లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని కూల్చిన చోటనే పేదలకు –నివాస స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం చెప్పే మాటలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోనూ పారదర్శకత లోపించిందన్నారు. పేదలకు నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దశల వారీ పోరాటాలు నిర్వహిస్తామని హేమంతరావు హెచ్చరించారు. –సంపన్నులు ఆక్రమిస్తే కన్నెత్తి చూడరా : ఖమ్మం నగరంలో ఎన్నెస్పి స్థలాలతో పాటు ప్రభుత్వ భూములను సంపన్నులు ఆక్రమిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఫిర్యాదులు చేసినా ఆ వైపు ఎందుకు కన్నెత్తి చూడటం లేదని హేమంతరావు ప్రశ్నించారు. పేదలు ఆక్రమిస్తే బలవంతంగా, దౌర్జన్యంగా అక్కడి నుంచి –తొలగించారని పేదల తొలగింపుకు కారణమైన వ్యక్తులే ఆ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అద్దెలకు ఇస్తుంటే కనిపించడం లేదా, లేక –సంపన్నులకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకో లేదు.

# అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్యులకు ఘన సన్మానం



భద్రాచలం, జూలై 1 (వుదయం ప్రతినిధి): ప్రజల ఆరోగ్య పరిరక్షణను తమ జీవిత ధ్యేయంగా భావించి నిరంతరం సేవలందిస్తున్న వైద్యుల సేవలను గౌరవించేందుకు అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ మరియు వాసవి వనిత సారపాక సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో ఘన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో సమాజానికి అహర్నిశలు సేవలందిస్తున్న వైద్యులను వారి విధి నిర్వహణ స్థలాల్లోనే కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భద్రాచలంలోని జీవన్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ స్పందన గారిని ఆసుపత్రిలో కలిసి సన్మానించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లోని శ్రీ సురక్ష హాస్పిటల్‌కు వెళ్లి ప్రముఖ వైద్యులు డాక్టర్ అక్కినేని లోకేష్ గారు, డాక్టర్ సూరపనేని శ్రీక్రాంతి గారిని ఘనంగా సత్కరించి అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్యుల సేవలు సమాజానికి ఎంత విలువైనవో కొనియాడుతూ వారి సేవాభావాన్ని ప్రశంసించారు.

ఈ సందర్భంగా వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ అధ్యక్షులు మాట్లాడుతూ, వైద్య వృత్తి అత్యంత పవిత్రమైన సేవా వృత్తి అని అన్నారు. ప్రతి రోగిని కుటుంబ సభ్యుడిలా భావించి చికిత్స అందించే వైద్యులు సమాజానికి దైవ స్వరూపులని పేర్కొన్నారు. ఒక వైద్యుడు చేసే సేవ వల్ల ఎన్నో కుటుంబాలు ఆనందంగా జీవిస్తున్నాయని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అపారమని కొనియాడారు. వాసవి వనిత సారపాక అధ్యక్షురాలు మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవితంలో వైద్యుడి స్థానం ఎంతో గొప్పదని తెలిపారు. పుట్టిన క్షణం నుంచి చివరి వరకు ప్రతి దశలో వైద్యుల సేవలు అవసరమవుతాయని, అలాంటి సేవామూర్తులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వైద్యుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేయడానికి అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు తమ కుటుంబాలను సైతం దూరంగా ఉంచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చేసిన త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని వక్తలు గుర్తు చేశారు. ప్రాణాలకు ముప్పు ఉన్న పరిస్థితుల్లో కూడా వెనుకడుగు వేయకుండా ప్రజలకు ధైర్యం చెప్పి చికిత్స అందించిన వైద్యులు నిజమైన యోధులని కొనియాడారు. వారి అంకితభావం భావితరాలకు ఆదర్శమని తెలిపారు. సమాజంలో ఆరోగ్య అవగాహన కల్పించడం, వ్యాధుల నివారణపై ప్రజలకు సూచనలు ఇవ్వడం, అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండి సేవలందించడం, పేదలకు చేయూతనివ్వడం వంటి అనేక సేవలను వైద్యులు నిస్వార్థంగా కొనసాగిస్తున్నారని అన్నారు. అలాంటి సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా యువతలో సేవాభావం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు.

సత్కారానికి స్పందించిన వైద్యులు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి గౌరవించిన వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వాసవి వనిత సారపాక సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మానం తమపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ప్రతి రోగి ఆరోగ్యంగా కోలుకోవడమే తమకు లభించే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ మరియు వాసవి వనిత సారపాక గతంలో కూడా రక్తదాన శిబిరాలు, మొక్కల నాటకం, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ప్రశంసలు అందుకున్నాయి. అదే సేవా స్ఫూర్తితో ఈసారి అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యులను సత్కరించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ అధ్యక్షులు సూర్యప్రకాశ్ రావు, కార్యదర్శి బచ్చు సతీష్, వాసవి వనిత సారపాక అధ్యక్షురాలు కుంజర్ల నిరోషా, జోన్--2 చైర్మన్ భూమా వెంకట చంద్రశేఖర్, జిల్లా వి--106ఏ వాసవి కళ్యాణ సేవా పరిషత్ ఇన్‌చార్జి కేతేపల్లి ప్రవీణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రేపాక రాజ్యలక్ష్మి, గుడిమెట్ల సాగర్ కుమార్, క్లబ్ సభ్యులు, వనిత సభ్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. చివరగా వైద్యులకు మరోసారి అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. మానవత్వానికి ప్రతీకలైన వైద్యులను గౌరవించడం ద్వారా సమాజంలో సేవా విలువలు మరింత పెంపొందుతాయని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు వాసవి క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ సత్కార కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# ఖానాపురం పంచాయతీ భూమి అప్పగించాలని వినతి



అనంతగిరి జూలై 01 వుదయం మండల పరిధిలోని ఖానాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 50లో ఉన్న ప్రభుత్వ భూమిని తిరిగి ఖానాపురం గ్రామపంచాయతీకి అప్పగించాలని ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ కమలాకర్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ భూమిని ఖానాపురం గ్రామపంచాయతీకి ప్రభుత్వం కేటాయించిందని, అయితే కొత్తగా ఏర్పడిన అజ్మీర తండా గ్రామపంచాయతీ ఆ భూమిని ఆక్రమించి లీజుకు ఇచ్చిందని ఆరోపించారు. ఖానాపురం గ్రామపంచాయతీకి భూమి కేటాయించినట్లు నిర్ధారించే అగ్రిమెంట్ పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి భూమిని తిరిగి ఖానాపురం గ్రామపంచాయతీకి అప్పగించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, కంటూ గోపి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి... అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి



ఖమ్మం ఉదయం బ్యూరో జూలై 1 అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు. బీఎల్వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు. అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహాశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ తేజస్ ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



సూర్యాపేట జిల్లా జూలై 1; (ఉదయం ప్రతినిధి) హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు,మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ,హార్టికల్చర్ పిడి నాగయ్య,మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, తహసీల్దార్ కవిత, సంబంధిత శాఖల అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం లయన్స్ క్లబ్ 34వ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహణ




భద్రాచలం, జూలై 1 (ఉదయం ప్రతినిధి): సేవకు సరిహద్దులు ఉండవని, సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే నిజమైన మానవత్వమనే సందేశాన్ని చాటుతూ భద్రాచలం లయన్స్ క్లబ్ తన 34వ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని బుధవారం స్థానిక జీయర్ మఠంలో అత్యంత వైభవంగా నిర్వహించింది. క్లబ్ సభ్యులు, పూర్వ అధ్యక్షులు, సీనియర్ లయన్స్, జిల్లా స్థాయి నాయకులు, ఆహ్వానితులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభంతా సేవా స్ఫూర్తి, స్నేహభావం, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించేలా సాగింది. క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా లయన్స్ ఉద్యమ లక్ష్యాలను వివరించారు. అనంతరం గత సంవత్సరంలో క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణపై సభ్యులతో చర్చించారు. క్లబ్ కార్యదర్శి సిద్ధారెడ్డి వార్షిక నివేదికను సమర్పిస్తూ, 2025--26 సంవత్సరంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల వివరాలను సభకు తెలియజేశారు. పేదలకు ఆహార సహాయం, నిరుపేద విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య పరీక్షల శిబిరాలు, ఉచిత కంటి వైద్య శిబిరాలు, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల నాటడం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రత్యేకంగా "మీల్స్ ఆన్ వీల్స్" ఉచిత అల్పాహార సేవ గురించి వివరిస్తూ, ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ అవసరమైన వారికి ఆహారం అందించడం లయన్స్ క్లబ్ చేపట్టిన అత్యంత వినూత్నమైన సేవా కార్యక్రమంగా నిలిచిందన్నారు. ఈ సేవకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని, దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. అనంతరం 2026--27 సంవత్సరానికి ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులతో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్--×× ఎడవల్లి కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షురాలిగా పానుగంటి సమత, కార్యదర్శిగా నరసింహాచారి, కోశాధికారిగా పవన్ బాధ్యతలు స్వీకరించారు. కొత్త కార్యవర్గ సభ్యులందరూ సేవా నిబద్ధతతో పనిచేస్తూ క్లబ్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా క్లబ్‌లో చేరిన నూతన సభ్యులతో పాస్ట్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ దేశప్ప సభ్యత్వ ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు ప్రతీకగా నిలిచిందని, ప్రతి సభ్యుడు సేవా తత్వాన్ని జీవితంలో ఆచరించాలని సూచించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్--×× ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, భద్రాచలం లయన్స్ క్లబ్ గత 33 సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. గోదావరి వరదల సమయంలో ప్రమాదాలను లెక్కచేయకుండా మారుమూల గ్రామాలకు చేరుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, మందులు పంపిణీ చేయడం, బాధితులకు ఆహారం, తాగునీరు, నిత్యావసర వస్తువులు అందించడం వంటి సేవలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా వందలాది మంది తిరిగి చూపు పొందే అవకాశం కల్పించడం, పట్టణంలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్‌వెల్‌లు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం వంటి కార్యక్రమాలు లయన్స్ ఉద్యమ సేవా తత్వానికి నిదర్శనమని అన్నారు. సేవ అనేది కేవలం విరాళాలు ఇవ్వడం మాత్రమే కాదని, అవసరంలో ఉన్న వ్యక్తికి సమయానికి చేయూతనివ్వడమే గొప్ప సేవ అని ఆయన పేర్కొన్నారు. ప్రతి సభ్యుడు సంవత్సరానికి కనీసం ఒక కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత తీసుకుంటే సమాజంలో ఎంతో మార్పు తీసుకురాగలమని సూచించారు. నూతన అధ్యక్షురాలు పానుగంటి సమత మాట్లాడుతూ, గత కార్యవర్గం చేపట్టిన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆరోగ్య శిబిరాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, పేద విద్యార్థులకు విద్యా సహాయం, రక్తదాన శిబిరాలు, అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృత స్థాయిలో మొక్కల నాటడం, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యదర్శి నరసింహాచారి మాట్లాడుతూ, ప్రతి సేవా కార్యక్రమంలో సభ్యులందరినీ భాగస్వాములను చేస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు.

# విజయవంతానికి అందరి సహకారం అవసరం"

## ఓటరు జాబితా సవరణపై అఖిలపక్షంతో కలెక్టర్ తేజస్ సమావేశం



సూర్యాపేట జిల్లా 1; ఉదయం ప్రతినిధి బుధవారం "హ×=" పై వి సి కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జూన్, 25 నుండి బి ఎల్ ఓ లు ఇంటింటిని సందర్శిస్తున్నారని, ఇందులో భాగంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లాలో ఎన్యుమరేషన్ ఫామ్స్ డిస్ట్రిబ్యూషన్ 88% పూర్తి అయినదని, ఈ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా జూన్, 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఓల ఇంటింటి సందర్శన చేస్తున్నారని, జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ఉంటాయని, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, జూలై 31 నుండి సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం ఉంటుందని, తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1 ,2026 న ప్రచురించనున్నట్లు ఆయన వెల్లడించారు. బి ఎల్ వో లు ఇంటింటి సందర్శన సందర్భంగా ప్రతి ఓటర్ కు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వడం జరుగుతుందని, ఒకటి బిఎల్ఓ దగ్గర ఉంటుందని, మరొకటి ఓటర్ కు ఇస్తారని, ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్యూమరేషన్ ఫామ్ లో వివరాలను ఇవ్వలేకపోతే ఓటర్ పోర్టల్ ద్వారా కూడా వివరాలను సమర్పించవచ్చని కలెక్టర్ వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం తీసుకో లేకపోయినా, లేదా సమర్పించలేకపోయినా పొరపాటున లెక్కించకపోయిన, లేదా జాబితాలోకి రాకపోయినా గుర్తించి వారు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని కోరారు. ప్రత్యేకించి బిఎల్వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లు, నియమించబడిన అధికారులు ఈ నెల 25 వరకు క్షేత్రస్థాయిలోనే ఉంటారని, వారికి సమాచారం అందించాలని చెప్పారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ప్రకారమే ా×= కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఎవరు ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగా నివాసం ఉన్నచోట ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఈ విషయం బిఎల్ఎ ల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఒక వ్యక్తికి రెండుచోట్ల ఓటు హక్కు లేకుండా, అలాగే చనిపోయిన వారు, శాశ్వతంగా చిరునామా మారిన వారి వంటి వాటిని తీసి వేసి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగానే ా×= కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఓట జాబితాలో ఉండాలని , అదేవిధంగా అనర్హులు జాబితాలోకి రాకూడదని ఆయన వెల్లడించారు. అందువల్ల ఓటర్లందరూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వచ్చే బీఎల్ఓ లకు పూర్తి సమాచారాన్ని ఫామ్ ద్వారా అందించాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, సి సెక్షన్ సూపర్డెంట్ రాజేందర్ రెడ్డి, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, బిజెపి నుండి చల్లమల్ల నరసింహ, హబీబ్, కాంగ్రెస్ నుండి చెక్కిలం రాజేశ్వరరావు, బీఎస్పీ నుండి ఎం స్టాలిన్, బి ఆర్ ఎస్ నుండి సత్యనారాయణ సిపిఎం నుండి కోట గోపి, వైయస్ఆర్సీపీ నుండి రమేష్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కేంద్ర కార్మిక సంఘాల మహాధర్నా విజయవంతం

## కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని, 12వ వేతన ఒప్పంద చర్చలు వెంటనే ప్రారంభించాలని వినతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 01 (ఉదయం ప్రతినిధి)కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా విజయవంతమైంది. కార్మిక వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయడంతో పాటు, సింగరేణి కార్మికుల 12వ వేతన ఒప్పందానికి సంబంధించిన చర్చలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ సంఘాల ప్రతినిధులు సింగరేణి సంక్షేమ విభాగం ప్రధానాధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు. భారత జాతీయ కార్మిక సంఘం జాతీయ నాయకుడు డాక్టర్ సంజీవరెడ్డి నాయకత్వంలో, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ప్రాంత ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రాంతంలోని భూగర్భ గనులు, బహిరంగ గనులు, వివిధ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ మహాధర్నాలో పాల్గొన్నారు. జాతీయ కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఆధ్వర్యంలో భారత జాతీయ కార్మిక సంఘం, అఖిల భారత కార్మిక సంఘం, భారత కార్మిక సంఘం, హింద్ మజ్దూర్ సంఘం సంయుక్తంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. నాలుగు కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేశారు. అనంతరం సంఘాల ప్రతినిధులు సింగరేణి సంక్షేమ విభాగం ప్రధానాధికారి శ్రీ కిరణ్ కుమార్‌కు తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేయదలచిన నాలుగు కార్మిక చట్టాలు కార్మికుల హక్కులకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి కార్మికుల 12వ వేతన ఒప్పందం చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని, ఇక ఆలస్యం చేయకుండా వెంటనే చర్చలు ప్రారంభించి న్యాయమైన వేతన సవరణను అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మహాధర్నాను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, మహిళా ఉద్యోగినులు, దినసరి కూలీలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు, సీనియర్ ఉపాధ్యక్షులు, పన్నెండు ప్రాంతాల ఉపాధ్యక్షులు, శాఖల నాయకులు, ప్రాంతీయ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, దినసరి కూలీలు, మహిళా ఉద్యోగినులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# యూరియా 'యాప్' తిప్పలు.. నెట్‌వర్క్ లేక రైతన్నల గోస!

గంగారం, (ఉదయం)జూలై 1: ?సాగు సీజన్ ప్రారంభమైందే తడవుగా అన్నదాతలు పొలం బాట పట్టారు. వానలు పడుతుండటంతో విత్తనాలు నాటి, పంటలకు ఎరువులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే, ఈ తరుణంలో ఏజెన్సీ ప్రాంతాలైన మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలోని పూనూగొండ్ల,వివిధ గ్రామల రైతులను 'ఫర్టిలైజర్ యూరియా యాప్' తీవ్రంగా వేధిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన డిజిటల్ పద్ధతి, ఇక్కడి భౌగోళిక పరిస్థితులకు శాపంగా మారింది. సిగ్నల్స్ లేక యాప్ మొరాయించడంతో యూరియా బస్తాల కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. ?సిగ్నల్స్ లేవు.. యాప్ ఓపెన్ కాదు! ?గంగారం మండలాలు ఎక్కువగా అటవీ, కొండ ప్రాంతాలతో కూడుకున్నవి. ఇక్కడ సాధారణంగానే మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు ఎక్కువ. ఇలాంటి ఏజెన్సీ గ్రామాల్లో ఎరువుల పంపిణీ కోసం ఆన్‌లైన్ యాప్, బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరి చేయడంతో అసలు సమస్య మొదలైంది. ?గంటల కొద్దీ నిరీక్షణ: యూరియా కొనుగోలు చేయడానికి డీలర్ల వద్దకు వస్తున్న రైతుల వేలిముద్రలు యాప్‌లో నమోదు కావడం లేదు. ఒకవేళ బయోమెట్రిక్ పడినా, సర్వర్ డౌన్ కావడం లేదా సిగ్నల్ లేకపోవడంతో లావాదేవీలు పూర్తి కావడం లేదు. ?పనులు మానుకొని దుకాణాల వద్దే..: పొలం పనులు చూసుకోవాల్సిన కీలక సమయంలో, రైతులు తెల్లవారుజాము నుంచే ఎరువుల దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. సిగ్నల్ ఎప్పుడు వస్తుందో, యాప్ ఎప్పుడు పనిచేస్తుందో తెలియక రోజంతా అక్కడే వేచి చూడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?డీలర్లకూ తప్పని ఇబ్బందులు ?మరోవైపు ఎరువుల వ్యాపారులు (డీలర్లు) సైతం ఈ యాప్ విధానంతో తలలు పట్టుకుంటున్నారు. స్టాక్ ఉన్నప్పటికీ రైతులకు సకాలంలో పంపిణీ చేయలేకపోతున్నామని వారు చెబుతున్నారు. యాప్‌లో ఎంట్రీ కాకుండా యూరియా ఇస్తే అధికారుల నుంచి చర్యలు ఉంటాయని, ఇవ్వకపోతే రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోందని డీలర్లు వాపోతున్నారు.

# బంజర గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళా మృతదేహం



దమ్మపేట జులై 1 (ఉదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జమేదార్ బంజర గ్రామ శివారులో 1 -7 -2026 న ఉదయం 11 , గుర్తుతెలియని మృతదేహం ఉన్నదని దమ్మపేట పోలీసులకు సమాచారం అందింది .వెంటనే పోలీసువారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా, సుమారు 35 సంవత్సరాల వయసు గల మహిళ మృతదేహం ఉన్నది. స్థానికుల కథనం ప్రకారం గత పది రోజులుగా, మతిస్థిమితం లేకుండా, పరిసర ప్రాంతాల్లో సదరు మహిళ సంచరిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు గ్రామ సెక్రటరీ ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీసులు కేసు నమోదు. చేసుకొని దర్యాప్తు చేపట్టారు

# పవర్లూమ్ కార్మికులందరికీ థ్రిఫ్ట్ ఫండ్ పథకం వర్తింప చేయాలి



నల్గొండ అర్హత కలిగిన పవర్లూమ్ కార్మికులందరికీ థ్రిఫ్ట్ ఫండ్ (పొదుపు పథకం)లో చేరే అవకాశం కల్పించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. బుధవారం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో డెవలప్‌మెంట్ అధికారి ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చేనేత, జౌళి శాఖ ఇటీవల ప్రకటించిన థ్రిఫ్ట్ ఫండ్ అర్హుల జాబితాలో పలువురు పవర్లూమ్ కార్మికుల పేర్లు లేకపోవడం వల్ల వారు పథకానికి దూరమయ్యారని తెలిపారు. అద్దె ఇళ్లలో నివసించే కార్మికులు ఇళ్లు మారడం, అధికారులు తనిఖీల సమయంలో ఇళ్లకు తాళాలు ఉండడం వంటి కారణాలతో చాలామంది అర్హత కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కోల్పోయిన కార్మికుల నుంచి మళ్లీ దరఖాస్తులు స్వీకరించి పునర్విచారణ నిర్వహించాలని అధికారులను కోరారు. పవర్లూమ్ కార్మికులతో పాటు అనుబంధ వృత్తుల్లో పనిచేసే కార్మికులందరికీ కూడా థ్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పవర్లూమ్ కార్మికులు రూ. 1,200 జమ చేస్తే ప్రభుత్వం రూ. 1,200 మాత్రమే జమ చేస్తోందని, చేనేత కార్మికులకు అమలు చేస్తున్న విధానంలోనే పవర్లూమ్ కార్మికులు రూ. 1,200 జమ చేస్తే ప్రభుత్వం రూ. 2,400 జమ చేసేలా పథకాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంజి నాగరాజు, చంద్రయ్య, బుచ్చి రాములు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ట్రాఫిక్ పోలీసుల 'ఆపరేషన్ రోప్'..

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు



కోదాడ, జూలై 1(ఉదయం) పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, పాదచారుల భద్రతను మెరుగుపర్చేందుకు కోదాడ ట్రాఫిక్ పోలీసులు బుధవారం 'ఆపరేషన్ రోప్' కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో రంగ థియేటర్ చౌరస్తా నుంచి సూర్యాపేట రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన నెట్టుడు బండ్లు, ఇతర ఆక్రమణలను తొలగించి, వ్యాపారులు మళ్లీ ఆక్రమణలు చేయకుండా దుకాణాల ముందు 'రెడ్ లైన్' గీశారు. ఎవరూ రెడ్ లైన్ దాటి వ్యాపారం నిర్వహించవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల విస్తరణకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి: బీజేపీ




కోదాడ, జూలై 1(ఉదయం) కోదాడ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు బుధవారం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఫీజుల వివరాలను పాఠశాలల్లో బహిరంగంగా ప్రదర్శించాలని, నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాదరి పుల్లారావు, మల్లెబోయిన వెంకటేష్ బాబు, భూమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటం ఆగదు.

**సిపిఐ, ఎంసిపిఐ(యు), సిపిఎం జిల్లా నేతలు భాషుమియా, పెద్దారపు రమేష్, సింగారపు బాబు.**



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూలై 1. అర్హులైన పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందించి, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎండి భాషుమియా, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు హెచ్చరించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను రక్షించి గుడిసెవాసులకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతూ అక్రమ క్రయవిక్రయాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అయితే పేదలు నిలువనీడ కోసం 40, 50, 60 గజాల స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే కేసులు నమోదు చేసి, బలవంతంగా గుడిసెలను తొలగించడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం ఏర్పడితే ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని గత ప్రభుత్వం హామీ మార్చి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. పేదలపై నిర్బంధాలు కాకుండా వారు వేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి, ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు ఉద్దేశించిన వినతిపత్రాన్ని జిల్లా డిఆర్ఓ శ్రీమతి విజయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యు), న్యూ డెమోక్రసీ, లిబరేషన్ పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు చింతమల్ల రంగయ్య, మాలోత్ సాగర్, గంగుల దయాకర్, అక్కనపెల్లి యాదగిరి, రాచర్ల బాలరాజు, నర్ర ప్రతాప్, కన్నం వెంకన్న, ముక్కెర రామస్వామి, దండు లక్ష్మణ్, కనకం సంధ్య, సాంబమూర్తి, నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, గణిపాక ఓదేలు, నరసయ్యతో పాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సిపి సన్‌ప్రీత్ సింగ్ కు రెడ్ క్రాస్ ఆత్మీయ వీడ్కోలు



వరంగల్ క్రైం, జూలై 01 (వుదయం ప్రతినిధి) : బదిలీపై వెళ్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ని హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా అత్యధిక రక్తదాన శిబిరాలను నిర్వహించి, తలసీమియా బాధితులకు విశేష సేవలు అందించినందుకు రాష్ట్ర స్థాయిలో లభించిన గవర్నర్ అవార్డును ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ కి అందజేసి, వారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవలు మరియు సామాజిక కార్యక్రమాలకు అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, బదిలీపై వెళ్తున్న సన్‌ప్రీత్ సింగ్ గారికి రెడ్ క్రాస్ సొసైటీ తరఫున ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్ మరియు డా. మాగంటి శేషు మాధవ్ పాల్గొన్నారు.

# గ్రామ దేవతకు పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జలాభిషేకం.

**గ్రామ సర్పంచ్ పాలకవర్గం మాజీ ఎంపీపీ గ్రామస్తుల ఆధ్వర్యంలో.**



ఖానాపురం, జులై 1 (వుదయం ప్రతినిధి): వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు పండాలని పిల్లాపాపలు సుఖ సంతోషంగా ఉండాలని రైతుల కన్నీటి కష్టాలు గట్టెక్కాలని గ్రామ దేవత (బొడ్రాయి)కి పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సర్పంచ్ పాలకవర్గం మాజీ ఎంపీపీ గ్రామస్తులు మహిళలచే గ్రామ దేవతకు పోచమ్మతల్లికి పసుపు కుంకుమ పూలతో కలిసిన నీటితో జలాభిషేకం చేసినట్లు గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాజీ ఎంపీపీ గ్రామ పెద్దలు మహిళలు మాట్లాడుతూ నేటి వరకు వర్షాలు పడకపోవడంతో రైతులు ప్రజలు నానా ఇబ్బందులకు గురిఅయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలుపుతూ, ఇకనైనా గ్రామ దేవత (బొడ్రాయి) పోచమ్మతల్లి కరుణించి సకాలంలో వర్షాలు కురవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలు సుఖసంతోషంగా ఉండాలని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ప్రత్యేక పూజలను సర్పంచ్ పాలకవర్గం మాజీ ఎంపీపీ మహిళలు గ్రామస్తులుచె ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేసినట్లు తెలిపారు. అలాగే పెద్దమ్మగడ్డలోని గ్రామదేవత (బొడ్రాయి) వద్ద వార్డు సభ్యురాలు పల్నాటి లక్ష్మీశ్రీను, వల్లెపు శ్రీనివాస్ తో కలిసి గ్రామస్తులు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ దేవతకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దంపతులు వేములపల్లి ప్రకాష్ రావుపద్మ, చైతన్య మండల సమైక్య అధ్యక్షురాలు తూటి ప్రభావతి, ఉప సర్పంచ్ ఉప్పు రాజు వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, చలిగంటి మల్లికార్జున్, భూక్యా స్రవంతివినోద్, కామిశెట్టి లక్ష్మి, తోటకూరి సంధ్య, ఈలపొంగు కొమరమ్మ, మాజీ సర్పంచ్ తక్కెళ్ళపల్లి రమేష్, మాజీ ఉపసర్పంచ్ వేడిద కుమార్, నాయకులు గ్రామస్తులు మహిళలు తరాల శీను, గంగాపురం అనిల్, తరాల నరేష్, పరిటాల వరుణ్, యడ్ల నాగమణి, దేవినేని జ్యోతి, మాటూరి లలిత, కుడికాల పద్మ, మాటూరి అంజలి, తాళ్ళపెల్లి స్రవంతి, గొల్లపూడి ఉమారాణి, సిద్ధి సరోజన, మచ్చిక పద్మ, గంగాపురం రాజేశ్వరి, గంగాపురం సరూప, మడత రజిత, పొనుగోటి సంధ్య, నీలం లావణ్య, నాతని శ్రీదేవి, చలసాని ధనలక్ష్మి, యాదమ్మ, మంజుల, లక్ష్మి, విజయ, పద్మాచిట్టబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తాం



హనుమకొండ, జూలై 01 (వుదయం ప్రతినిధి) : పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వామపక్షాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట వామపక్షాలు భారీ పికెటింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికారులను, సిబ్బందిని కలెక్టరేట్ లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఉదయం నుంచే పికెటింగ్ నిర్వహించడం ప్రధాన రోడ్డు పైనే వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాల సాధన కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు ప్రభుత్వం, అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములను పరిరక్షించేది రాష్ట్రంలో వామపక్షాలేనని అన్నారు. భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా భూ పోరాటాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాంటి భూములలో ప్రభుత్వం పేదలకు నివాస స్థలాలుగా కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే వరకు, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని వారు కోరారు. పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, నిరుపేదలపై దాడులకు పాల్పడుతున్నదని, పేదలపై ఆపాలని వారు తీవ్రంగా హెచ్చరించారు.అనంతరం పికెటింగ్ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులను సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. నాయకుల అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా వామపక్ష పార్టీల కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో సహా వామపక్షాల నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్,నాయకులు కర్రె లక్ష్మణ్, ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, జక్కు రాజు గౌడ్, ఏశబోయిన శ్రీనివాస్, ఎన్. రాజమౌళి, సిపిఎం జిల్లా నాయకులు రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, వీరన్న, టి. ఉప్పలయ్య, మంద సంపత్,గుమ్మడి రాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 సాధించిన పూర్వ విద్యార్థి పవన్ కళ్యాణ్‌కు ఘన సన్మానం



హనుమకొండ టౌన్, జూలై 01 (వుదయం ప్రతినిధి) : హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థి, గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి ప్రస్తుతం ములుగు జిల్లా డిప్యూటీ తహసీల్దార్ (డిప్యూటీ ఎంఆర్ఓ)గా విధులు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి ఘనంగా సన్మానించారు. పవన్ కళ్యాణ్ 2017–2020 విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం కృషి, పట్టుదలతో పోటీ పరీక్షలకు సిద్ధమై ఇటీవల నిర్వహించిన తెలంగాణ గ్రూప్-2 పరీక్షలో ఉద్యోగం సాధించారు. అలాగే గ్రూప్-1 పరీక్షలో సైతం 420 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ, కళాశాల పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, లక్ష్యసాధనకు నిరంతర శ్రమ, క్రమశిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అల్యూమినీ డైరెక్టర్ డాక్టర్ టి. నాగయ్య, అధ్యాపకులు డాక్టర్ చందర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ గిరిప్రసాద్ పాల్గొని పవన్ కళ్యాణ్‌ను అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం: సింగారపు రవి ప్రసాద్



?కాజిపేట, జూలై 01 (వుదయం ప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని గ్రేటర్ వరంగల్ 48వ డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్ స్పష్టం చేశారు. కాజిపేట్ మండల పరిధిలోని 48వ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటి ఓటర్ల సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా రవి ప్రసాద్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో దాదాపు రెండు నుంచి మూడు వేల వరకు ఓట్ల మ్యాపింగ్ సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. 131 బూత్‌లలో బూత్ స్థాయి అధికారులు (బీూ), బూత్ స్థాయి ఏజెంట్లతో అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ?ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి, వారి వివరాలను పరిశీలించాలని కోరారు. ఓటర్ల వివరాల్లో తప్పులు, పేర్ల తొలగింపులు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కార్యకర్తలను కోరారు.

# భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి జులై 01(వుదయం జిల్లా ప్రతినిధి) జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

– పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ ఎం. మనోజ్ కుమార్ గౌడ్

పర్వతగిరి, జూలై 1 వుదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో హర్షం రజిత – యాకయ్య ( హోం గార్డ్ ) దంపతుల కూతురు చి. ల. సౌ. కోకిల – చి. రాజు వివాహము చి. రాజు తో వివాహ మహోత్సవాలు ఘనంగా జరిగినవి ఈకార్యక్రమానికి పర్వతగిరి సొసైటీ చైర్మన్ ఎం మనోజ్ కుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు వివాహ బంధం ద్వారా ఒక్కటైన జంటలను నిండు మనసుతో ఆశీర్వదించి వారి వైవాహిక జీవితము సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని సామాజిక సేవలో ముందుండాలని అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని కోరినారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రంగు కుమార్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించినారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు**




భూపాలపల్లి జులై 01(వుదయం విలేకరి) ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి అని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు మహాముత్తారం మండల కేంద్రంతో పాటు యామన్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ కార్యక్రమంలో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు, ధృవీకరణ, మార్పులు, చేర్పులు, ఫారాల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా విధుల్లో ఉన్న బిఎల్ఓ లతో మాట్లాడి మహాముత్తారం మరియు యామన్‌పల్లి లో ఇప్పటివరకు పూర్తైన మ్యాపింగ్‌లు, అన్‌మ్యాపింగ్ నమోదులు, పెండింగ్ దరఖాస్తులు, వాటి పరిష్కార చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఓ లతో మాట్లాడి బూత్ పరిధిలో జరుగుతున్న ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల ధృవీకరణ, మ్యాపింగ్ ప్రక్రియపై ఆరా తీశారు అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ప్రతి గ్రామంలో మ్యాపింగ్, అన్‌మ్యాపింగ్, ఫారాల స్వీకరణ, ఇంటింటి సర్వే ప్రక్రియలు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకారం అందించి తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కోట రాజబాబు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం.

# అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల

**-- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



?ములుగు, జూలై 01 (వుదయం ప్రతినిధి) : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం అన్ని దశలను సమయానుకూలంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు. ?ఇంటింటి సర్వే, జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (దీూం) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. ?96 శాతం పూర్తి, జిల్లాలోని మొత్తం 2,36,970 మంది ఓటర్లలో ఇప్పటికే 96 శాతం మందికి గణన ఫారాల పంపిణీ పూర్తయింది. ప్రస్తుతం వాటి సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ?రాజకీయ పార్టీలతో సమన్వయం: ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ?ఎన్నికల సవరణ షెడ్యూల్: ?జూలై 24 పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ. ?జూలై 31 ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ. ?జూలై 31 -- ఆగస్టు 30 అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ. ?సెప్టెంబర్ 28 లోపు: దరఖాస్తుల పరిష్కారం. ?అక్టోబర్ 01 తుది ఓటరు జాబితా ప్రకటన. ?ఈ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బంది అందరూ సమన్వయంతో సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ప్రభుత్వ పాఠశాల వనమహోత్సవ కార్యక్రమం

మహాదేవపూర్ జులై 01(వుదయం ప్రతినిధి) జులై 1 నుండి 7వ తేది వరకు నిర్వహించవలసిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో మొక్కలు నాటే ఘనంగా ప్రారంభించారు మహాదేవపూర్ ఎంపీడీఓ రవీంద్ర నాథ్,ఎంఈఓ పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ అధ్యక్షతన ఎన్ జి సీ ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీఓ రవీంద్ర నాథ్ మాట్లాడుతూ టీచర్ కే నామ్ పే ఏక్ పేడ్, పేరుతో ఒక మొక్క నాటి వాటిని సంరక్షణ బాధ్యత కూడా విద్యార్థులు తీసుకొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ పౌరుని బాధ్యత అని అన్నారు పర్యావరణాన్ని కాపాడక పోతే మానవులు తీవ్ర సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి,తిరుపతి రెడ్డి, రాజయ్య, సిరంగి రమేష్ అనిల్,నమ్మయ్య,అనిత కోటేశ్వర్, శ్రీనివాస్,తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



భూపాలపల్లి జూలై 01(వుదయం విలేకరి)భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గణపురం మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ తోట రాకేష్, వార్డు సభ్యులు ఎక్కడి దేవేందర్ సహా పది మంది భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట రాకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్తన్న నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు మరియు ప్రజా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో సామాజిక తనిఖీ



మహాదేవపూర్ జులై 01(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు చల్లా రవీందర్ పాఠశాలలో అమలవుతున్న పలు అంశాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు తెలిపారు పాఠశాలలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల తీరును సామాజిక బృందానికి వివరించినట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ స్వరాజ్యలక్ష్మి,
సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు సరిత మధు సుధారాణి సరితా దేవి హోలీ పాషా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు అని ప్రకటనలో వెల్లడించారు

# పర్వతగిరి లో నూతన వధూవరుల నాశీర్వదించిన - మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు,



పర్వతగిరి ,జులై1( వుదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండల కేంద్రంలో గల గాయత్రీ హర్షం రజిత - యాకయ్య దంపతులక కూతురు చి. ల. సౌ. కోకిల - చి. రాజు వివాహ మహోత్సవం లో మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు నూతన వధూవరుల నాశీర్వదించినారు. నూతన దంపతులు కలకాలం ఆయురారోగ్యాలతో విలసిల్లాలని వారు దీవించారు. వారివెంట సింగారపు రమేష్ , గొనె సంపత్ , డాక్టర్. శ్రీనివాస్ , కంటే ఏకాంతం , జిల్లా. ధర్మయ్య , ఏకాంతం , డీలర్ దర్గా స్వామి, శ్రవణ్ , ధనలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు. మాజీ వైస్ యంపీపీ గంగాధర్ రావు, మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ సునీల్ రావు, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య,ప్యాక్స్ వైస్ చైర్మన్ సందెల నవీన్,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు మహ్మద్ సర్వర్, నాయకులు మాసాని యాకూబ్, సింగారపు రమేష్,రంగు జనార్దన్, జూలపెల్లి సురేందర్ రావు, చినమాధవరావు,మార్కండేయ, బిక్షపతి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపాలి



కొత్తగూడ,జూలై 1(వుదయం ప్రతినిధి ):తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట యూనియన్, ఐజేయు కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని గుంజేడు ముసలమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా అధ్యక్షతన బుధవారం సభ్యత్వాల పునరుద్ధరణ మరియు నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు శ్రీ చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ గాడిపెల్లి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతే యూనియన్ బలోపేతానికి మూలమని అన్నారు. ప్రతి జర్నలిస్టు యూనియన్ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడంతో పాటు కొత్తగా అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వం పొందాలని సూచించారు. యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు.
ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అనేక ఇబ్బందులు, మౌలిక సదుపాయాల కొరత, రవాణా సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత ముద్దుబిడ్డ, రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క ఈ అంశంపై ప్రత్యేక చొరవ చూపి, ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నందున వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం సభ్యులందరూ సభ్యత్వాల పునరుద్ధరణతో పాటు కొత్త సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో యూనియన్ బలోపేతం, సభ్యుల ఐక్యత, జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉమ్మగాని మధు,రమణ, సత్యనారాయణ, కోరే పాపన్న, రావూరి ప్రశాంత్, పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, మండల ముఖ్య సలహాదారులు సునీల్, ప్రచార కార్యదర్శులు ఉబ్బని శ్రీహరి, తీగల ప్రేమ్ సాగర్, రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, వాసం వెంకటేష్, తాటి సుదర్శన్, బిక్షపతి, యూనియన్ నాయకులు, మండల ప్రతినిధులు, సభ్యులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

**ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



ఖానాపురం, జూన్ 1 (వుదయం ప్రతినిధి):ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులకు తెలిపారు. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలా అర్హులైన ప్రతి ఓటరు వివరాలను నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలుపుతూ, ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బీఎల్ఓలతో కలెక్టర్ మాట్లాడి సర్వే పురోగతిపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్న బిఎల్వోలు సంబంధిత అధికారులు సమన్వయంతో ఎలాంటి తప్పు లేకుండా సర్వేను పారదర్శంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రంగయ్యనాయుడు, తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎంఈఓ చరణ్ సింగ్, ఆర్ఐ స్వామి, ఎమ్ఆర్ఐ గాయత్రి, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, బిఎల్వోలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు రహదారికి మరమ్మతులు చేయించాలి.

**కలెక్టర్ కు రైతుల సమస్యపై వినతిపత్రం.**

**రైతుల పక్షాన కలెక్టర్ ను కోరిన పర్సన్ ఇంచార్జ్ డైరెక్టర్ అశోక్ యాదవ్.**





ఖానాపురం, జూలై 1 (వుదయం ప్రతినిధి):ఆయకట్టు రహదారికి మరమ్మతులు చేయడానికి మంజూరు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను సొసైటీ పర్సన్ ఇంచార్జ్ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్ రైతుల పక్షాన కోరారు. మండలంలోని మనబోతులగడ్డ గ్రామంలోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు సొసైటీ పర్సన్ ఇన్చార్జి డైరెక్టర్ మరి కొంతమంది రైతులతో కలిసి రహదారికి మరమ్మతులు చేయించడానికి అనుమతుల ఇవ్వాలని కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. మనుబోతులగడ్డ గ్రామం నుండి ఆరెల్లి వరకు పంట పొలాలకు వెళ్లే రహదారి సరిగ్గా లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ రహదారి గుండా సుమారు 1000 ఎకరాల వరకు రైతుల పంట పొలాలు ఉన్నాయా ఈట్టి పంట పొలాలను దున్నడానికి గాని నాట్లు వేయడానికిగాని ఎరువులను వేయడానికి గాని పంట పొలాల్లో కలుపు తీయడానికి గాని ఈ రహదారి గుండా వెళ్లి పనులు చేయలేని పరిస్థితిలో ఈ రహదారి ఉందని రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆరెల్లి రోడ్డు వరకు ఆయకట్టు రోడ్డుకు గ్రావెల్స్ రోడ్డు గాని బీటీ రోడ్డు గాని మంజూరు చేయాలని కలెక్టర్ ను రైతుల పక్షాల సొసైటీ పర్సన్ ఇంచార్జ్ డైరెక్టర్ కోరారు. ఇట్టి విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి త్వరలోనే రైతుల సమస్యను సాల్వ్ అయ్యేవిధంగా చూస్తానని సొసైటీ పర్సన్ ఇన్చార్జి డైరెక్టర్కు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రంగయ్య నాయుడు, తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎంఈఓ చరణ్ సింగ్, ఆర్ఐ స్వామి, ఎమ్మార్వై గాయత్రి, గ్రామ కార్యదర్శి ప్రమీల, రైతులు గొడుగు యాకన్న, శివరాత్రి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో అక్రమ మొరం తవ్వకాలపై ఆరోపణలు..

## అధికారుల మౌనంపై స్థానికుల ఆగ్రహం





పర్వతగిరి, జులై 1 ( వుదయం ప్రతినిధి ) :పర్వతగిరి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని రిజర్వాయర్ సమీపంలో ఉన్న శివాలయం గుట్ట వెనుక భాగంలోని సర్వే నంబర్లు 888, 889, 891లలో రాత్రింబవళ్లు జేసీబీలు, ట్రాక్టర్లతో భారీ ఎత్తున మొరం తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అక్రమ తవ్వకాలపై సమాచారం అందడంతో కొందరు పరిశీలనకు వెళ్లగా, సంబంధిత వ్యక్తులు ఫోన్లు చేసి వారిని అక్కడి నుంచి పంపించివేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు, సాధారణ ప్రజలు ఇల్లు నిర్మాణం కోసం కొద్దిపాటి మొరం తరలించినా ట్రాక్టర్లు, జేసీబీలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసే అధికారులు, భారీ స్థాయిలో జరుగుతున్న ఈ తవ్వకాల విషయంలో మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తవ్విన మొరాన్ని పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని ప్రధాన రహదారి పక్కనే డంపింగ్ చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. డయల్-100కు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, పోలీసు అధికారులకు నేరుగా సమాచారం అందించినా స్పందన లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలకు కొందరు ఖద్దర్ బట్టల నాయకుల అండదండలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుండగా, వారిని ప్రశ్నించే ధైర్యం అధికారులకు లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రజా సంపదను కాపాడేందుకు సంబంధిత శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్న యాజమాన్యం**



జయశంకర్ భూపాలపల్లి జులై 01(వుదయం జిల్లా ప్రతినిధి)గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించాలనే లక్ష్యంతో వరంగల్ ఆరేపల్లి కొత్తపేట క్రాస్ రోడ్స్‌లోని అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్, హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జూలై 2 నుండి 4 వరకు ప్రత్యేక కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆసుపత్రి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు భూపాలపల్లి జిల్లాలోని ప్రజలు అవసరం ఉన్న వారు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో పాల్గొనాలని, ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం. ఫణీంద్ర రోగులను పరీక్షించి వైద్య సలహాలు అందిస్తారున్నారు. ఈ క్యాంప్‌లో గుండె సమస్యలతో బాధపడే వారికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటు, ఈసీజీ, 2డి, ఎకో పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నారని పేర్కొన్నారు అలాగే శిబిరంలో అవసరమని గుర్తించిన ఇతర పరీక్షలపై 50 శాతం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. గుండె నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె దడ, బిపి, షుగర్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9459875555 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చిట్యాల జులై 01(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల్లోనీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన భూపాలపల్లి ఎమ్మెల్యే లిగండ్ర సత్యనారాయణ రావు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్యాల మండలంలోని 26,మొగుళ్లపల్లి మండలం లోనీ 30,టేకుమట్ల మండలంలోని 21చెక్కులు మొత్తం 77 చెక్కులను 22,36,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసీలను ఎప్పటికప్పుడు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వైద్య చికిత్స
అవసరమైన ప్రతి పేద కుటుంబం తనను సంప్రదించి ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన సహాయం పొందాలని సూచించారు. భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంఆర్ఐ, సీటీ స్కాన్ వంటి ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, పరిశుభ్రతతో పాటు సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్,మండల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



పెద్దవంగర, జులై 1 (వుదయం ప్రతినిధి):హా మండలంలోని రామచంద్రు తండాలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బాదావత్ రవి (45) ఉరివేసుకుని మృతి చెందాడు. ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రవి, తన భార్య కవిత తో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కూతురులు ఉన్నారు. ఆయన కొంతకాలంగా మద్యానికి బానిస కావడంతో భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు మొదలయ్యాయి. బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి సోన ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం.

**వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ గుప్తా.**



వరంగల్ జిల్లా వుదయ ప్రతినిధి జూలై 1.డాక్టర్స్ డే సందర్భంగా వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహాసభ కార్యాలయంలో డాక్టర్స్ విభాగం చైర్మన్ గుండా రవీందర్ అధ్యక్షతన వైద్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాలతో పాటు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్యవైశ్యులను, ప్రముఖులను గుర్తించి సన్మానించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, జాబ్ మేళాలు, మహిళా దినోత్సవ వేడుకలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మహాసభ నిర్వహిస్తోందని చెప్పారు. దేవుడి తర్వాత ప్రాణాలను కాపాడే వైద్యులను సన్మానించడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. మహాసభ నిర్వహించే ఆరోగ్య శిబిరాలకు వైద్యులు తమ సేవలను అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రొఫెసర్ హనుమంతరావు, డాక్టర్ సాంబమూర్తి మాట్లాడుతూ, ప్రతి ఏడాది డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను గుర్తించి సన్మానించడం అభినందనీయమని, ఆర్యవైశ్య మహాసభ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు తమ వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి గందే శ్రీనివాస్ గుప్తా, డాక్టర్ అజిత్ అహ్మద్, డాక్టర్ మేఘన, డాక్టర్ రాజు, డాక్టర్ వెంకట్ నారాయణ, డాక్టర్ సుజన్, డాక్టర్ సంపత్ సదానందం, డాక్టర్ శ్రీలత, మహిళా విభాగం కోశాధికారి తాటిపల్లి రాజమణి, కూచన శివతో పాటు సుమారు 20 మంది వైద్యులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

**భవిత నిర్మాణ కేంద్రాల పనులను పరిశీలన.**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**





ఖానాపురం, జులై 1 (వుదయం ప్రతినిధి):మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదని సంబంధిత అధికారులపై ఉపాధ్యాయులపై మధ్యాహ్న భోజనం వండే వారిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని అశోక్ నగర్, మనుబోతులగడ్డ గ్రామాలలోని నిర్మాణాలు పూర్తి దశకు వచ్చిన భవిత నిర్మాణ కేంద్రాల పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి గడువులోవు మిగిలిన పనులన్నీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అశోక్ నగర్ హై స్కూల్ లోని విద్యార్థులకు మధ్యాహ్నం పండించే భోజనంలో నాణ్యత ప్రమాదాలు పాటించట్లేదని సంబంధిత హై స్కూల్ హెచ్ఎం పై నిర్వాణ చేసే వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా మెనూ ప్రకారం ప్రతిరోజు పాటించాలని లేనియెడల తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం కలెక్టర్, డీఈవో, తహసిల్దార్, ఎంఈఓ విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేసి అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటన మరల పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం భవిత నిర్మాణ కేంద్రాలను పరిశీలించి చిన్నారుల చదువుతూ ఉపయోగపడే విధంగా ఈ భవనాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ చదువుపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనం కిచెన్ షెడ్లను తరగతి గదులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రంగయ్యనాయుడు, ఐఈ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంఈఓ చరణ్ సింగ్, ఆర్ఐ స్వామి, ఎమ్మార్వై గాయత్రి, ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, వాగ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో 30 ఖాళీ సీట్లు.. జూలై 3 వరకు దరఖాస్తులు -- 4న స్పాట్ అడ్మిషన్లు.




పరకాల, జూలై 1 (వుదయం ప్రతినిధి): పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ డిప్లొమా బ్రాంచ్‌లలో ఖాళీగా ఉన్న 30 సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవీందర్ రెడ్డి తెలిపారు.జూలై 1 నుంచి జూలై 3 సాయంత్రం 5 గంటల వరకు కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తామని, జూలై 4 ఉదయం 10:30 గంటలకు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ నిర్వహిస్తామని వెల్లడించారు. పాలీసెట్--2026లో అర్హత సాధించిన అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత కల్పిస్తామని, అర్హత సాధించని అభ్యర్థులకు పదో తరగతి మార్కుల ఆధారంగా మిగిలిన సీట్లను భర్తీ చేస్తామని తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పాలీసెట్--2026 హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, పదో తరగతి మెమో, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఎస్సీ/ఎస్టీ/బీసీ కుల ధ్రువీకరణ పత్రం (వర్తించిన వారికి), ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), ఆధార్ కార్డు, సంబంధిత జిరాక్స్ ప్రతులతో జూలై 3లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
స్పాట్ అడ్మిషన్ పొందిన అభ్యర్థులు తమ కేటగిరీకి అనుగుణంగా ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పాలీసెట్‌లో అర్హత సాధించిన ఇతర కేటగిరీ అభ్యర్థులకు రూ.5,680, పాలీసెట్‌లో అర్హత సాధించని ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.5,630, అర్హత సాధించని ఇతర కేటగిరీ అభ్యర్థులకు రూ.6,100 ఫీజు వర్తిస్తుందని పేర్కొన్నారు.
మరిన్ని వివరాలకు సి. సునీల్ కుమార్ (99484 14210), లిపి. హర్ష (83281 69495)లిలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఎస్. రవీందర్ రెడ్డి సూచించారు.

# ఓటర్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్



?పరకాల, జూలై 01 (వుదయం ప్రతినిధి) : పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని మొత్తం 26 పోలింగ్ బూత్‌లలో కొనసాగుతున్న ఓటర్ల సర్వే ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ బుధవారం కాంగ్రెస్ పార్టీ తరపున పర్యవేక్షించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఈ తనిఖీలు చేపట్టారు.?ఈ సందర్భంగా చైర్మన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ఓటర్ల సవరణ, నమోదు ప్రక్రియలో స్థానిక ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు (దీూా) ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఓ (దీూా)లతో కలిసి తిరుగుతూ ప్రతి ఓటరును క్షుణ్ణంగా వెరిఫికేషన్ చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుండి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
?ఈ సర్వే ప్రక్రియ పర్యవేక్షణలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్ కుమార్, కౌన్సిలర్లు కోయ్యాడ శ్రీనివాస్ (19వ వార్డు), గూడెల్లి సదన్న (11వ వార్డు), బండి శ్రీధర్ (16వ వార్డు), సుధమల్ల రమేష్ (21వ వార్డు) పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు ఏకు విద్యాసాగర్, క్లస్టర్ ఇంచార్జీలు మేరుగు శ్రీశైలం, పొరండ్ల వేణు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, లడే శ్రీకాంత్‌లతో పాటు బీఎల్ఓలు, కాంగ్రెస్ బూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ ను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



ఎల్కతుర్తి, జూలై 01 (వుదయం ప్రతినిధి) : ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ కు చెందిన వోల్లాల కుమారస్వామి కమలాపూర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ మంగళవారం పదవి విరమణ చేశారు. పదవి విరమణ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో కుమారస్వామి దంపతులను గ్రామస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నక్సల్స్ ప్రభావితం ఎక్కువగా ఉన్న సమయంలో గ్రామం నుండి మొదటిసారి పోలీసు ఉద్యోగానికి ఎన్నికై 36 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన కుమారస్వామి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే గ్రామంలో మరికొంతమంది పోలీసు ఉద్యోగాల వైపు కృషిచేసి ఉద్యోగాలు సాధించారని వారు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెంగెల్లి కుమారస్వామి, చంద్రగిరి లక్ష్మణ్, వెల్తూరి తిరుపతి, వెల్తూరి శ్యామ్, పోరెడ్డి సంజీవరెడ్డి, గూడెం శ్యామ్, లక్ష్మారెడ్డి, కృష్ణమూర్తి, గూడెం లింగయ్య, చంద్రగిరి ప్రశాంత్, మడిపల్లి రమేష్, ఆంజనేయులు, బిక్షపతి, బ్రహ్మయ్య, గూడెం సాయిలు, గాజుల సుబ్బారావు, వోల్లాల రాజు, రజనీకర్, దిలీప్, కొలుగూరి కొమురయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక ఆదాయం మాట్రిక్స్ సీఈఓ ఉదయ్ కుమార్

**పంట మార్పిడికి రైతులు మొగ్గు చూపాలని సూచన**



జన్నారం, జూలై 1(వుదయం విలేఖరి) జన్నారం మండల పరిధిలోని దేవునిగూడ గ్రామంలో బుధవారం పామాయిల్ తోటల సాగుపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాట్రిక్స్ కంపెనీ సీఈఓ ఉదయ్ కుమార్ హాజరై, రైతులకు పామాయిల్ సాగు విధానాలు, యాజమాన్య పద్ధతులు, దాని ద్వారా లభించే లాభాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్నిచ్చే పామాయిల్ పంట వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఎంబడి కవితతో పాటు గ్రామ రైతులు గుర్రం గోపాల్ రెడ్డి, కల్లెం బాబు రెడ్డి, కల్లెం తిరుపతి రెడ్డి, కల్లెం లచ్చిరెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, గుర్రం గంగారెడ్డి, కల్లెం ప్రవీణ్ రెడ్డి, తోట మధాకర్, ఆచె వెంకటేష్, మునిగెల భూచన్న, గూడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో పోలీసుల కార్డన్ సెర్చ్: 47 బైక్‌లు, ఆటో సీజ్

**బాల కార్మికులు, గుడుంబాపై ఉక్కుపాదం: సీఐ రమణమూర్తి**



జన్నారం, జూలై 1(వుదయం విలేఖరి) రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ ఆదేశాల మేరకు బుధవారం జన్నారంలోని వరద బాధితుల కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు అందిస్తున్నామని చెప్పారు. గ్రామాలకు అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.చిన్నారులను పనులకు పంపించవద్దని, బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పిస్తామని హెచ్చరించారు. వారిని పనుల్లో పెట్టుకున్న యజమానులతో పాటు తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

తనిఖీల్లో పత్రాలు లేని 47 మోటార్‌సైకిళ్ళు, ఒక ఆటోను సీజ్ చేశారు. అలాగే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద ఒక లీటర్ గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో జన్నారం ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్, లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్, దండేపల్లి ఎస్సై గుండేటి రాజవర్ధన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సమగ్ర సవరణపై అవగాహన సదస్సు




జన్నారం, జూలై 1(వుదయం విలేఖరి)ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(సర్) పై బుధవారం రొటీగూడ గ్రామపంచాయతీలో అవగాహన సదస్సు నిర్వహించారు.తహసీల్దార్ బక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ), సర్పంచులు పాల్గొన్నారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు,
అడ్రస్ మార్పులు తదితర అంశాలపై బీఎల్ఓలకు తహసిల్దార్ దిశానిర్దేశం చేశారు.ఇంటింటి సర్వే పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ గాజుల సత్తన్న వార్డు మెంబర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ జెడ్పి పాఠశాలలో దిక్సూచి ఫౌండేషన్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం





జన్నారం, జూలై 1(వుదయం విలేఖరి) విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే లక్ష్యంతో దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు.అమెరికా నుంచి విచ్చేసిన ఎన్ఆర్ఐ లు, దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు కుమారి గాజుల లాస్య, కుమారి తిరుమలశెట్టి హంసిని పాఠశాలకు 5 కంప్యూటర్లు అందజేశారు. అమెరికా నుంచి ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే కంప్యూటర్, చా× (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ) తరగతులను వారు ప్రారంభించారు.గతంలో కూడా దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీస్ కిష్టాపూర్ స్కూల్‌లో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు అమెరికా నుంచి డిజిటల్ క్లాసులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దిక్సూచి ఫౌండేషన్ డైరెక్టర్లు లాస్య, హంసిని మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ప్రభుత్వ స్కూళ్లలో అమెరికా నుంచి చా× ఆన్‌లైన్ క్లాసులు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, పాఠశాల చైర్‌పర్సన్ మంగ, ఎంపీపీస్ హెడ్‌మాస్టర్ సుధాకర్ నాయక్, జాడి మురళి, దాముక కమలాకర్, ఏ. గోవర్ధన్ చారి, కొట్టె రాజన్న, దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు బండారి మారుతి, నరసింహులు, జక్కు రమేష్, అంకం మహేష్, గాజుల దేవేందర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**



కామారెడ్డి, జూలై 1 (వుదయం ప్రతినిధి):కామారెడ్డి నియోజకవర్గం పల్వంచ మండలం ఇసాయిపేట గ్రామంలో గ్రామదేవతలు శ్రీ పోచమ్మ తల్లితో పాటు ఐదుగుళ్ళ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, బోనాల పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లికి, గ్రామదేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించి, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి నిదర్శనమని అన్నారు. గ్రామదేవతల పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం, ఆధ్యాత్మిక చైతన్యం సమాజంలో సత్సంబంధాలు, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల అభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ ధార్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహకారం కొనసాగుతుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.ఇసాయిపేట గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**వుడ్ పాలిష్ తాగి చికిత్స పొందుతూ మృతి**



జన్నారం,జూలై 1(వుదయం విలేఖరి) మద్యానికి బానిసై, కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపం చెంది తిరుపతి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జన్నారం గౌడ్స్ కాలనీకి చెందిన దేవరకొండ తిరుపతి (59), వడ్రంగి వృత్తి. గత సంవత్సరం నుంచి మద్యానికి బానిసై ఎలాంటి పనులు చేయకుండా తిరుగుతున్నాడు.ఈ క్రమంలో తాగుడు మానుకోవాలని కుటుంబ సభ్యులు చెప్పడంతో మనస్తాపం చెందాడు.మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంటి వద్ద వుడ్ పాలిష్ తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సాయంత్రం 5 గంటలకు మృతి చెందాడు.మృతుడి కుమారుడు దేవరకొండ దీపక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి అత్యంత గొప్పది

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి, జూలై 1 (వుదయం ప్రతినిధి):ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తున్న వైద్యుల సేవలు ఎనలేనివని, అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి అత్యంత గొప్పదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా వైద్యాధికారులను సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రతి సంవత్సరం జూలై 1న ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, జయంతి, వర్ధంతి సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. వైద్యులు తమ జ్ఞానం, నైపుణ్యం, సేవాభావంతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రోగుల పట్ల మానవత్వం, సహానుభూతితో వ్యవహరిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటి, డీసీహెచ్ ఎస్ ఓ గోపాల్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన

## ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్



నిజాంసాగర్,జూలై 1 (వుదయం ప్రతినిధి): వివాహ బంధం ఇద్దరు వ్యక్తులను మాత్రమే కాకుండా రెండు కుటుంబాలను కలిపే పవిత్రమైన అనుబంధమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. నిజాంసాగర్ మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు ఉపాధ్యాయుడు హరియా కుమార్తె డాక్టర్ రజిత, డాక్టర్ వినోద్‌ల వివాహ మహోత్సవం బుధవారం ఎల్లారెడ్డిలోని ముత్యపు రాఘవులు--పెంటయ్య ఫంక్షన్ హాల్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆహ్వానితుల సమక్షంలో వైభవంగా జరిగింది. ఈ శుభవివాహ వేడుకకు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారు, వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ వివాహ బంధం ఇద్దరు వ్యక్తులను మాత్రమే కాకుండా రెండు కుటుంబాలను కలిపే పవిత్రమైన అనుబంధమని అన్నారు. పరస్పర అవగాహన, ప్రేమ, గౌరవంతో జీవిస్తే కుటుంబ జీవితం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నూతన దంపతులు వృత్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడంతో పాటు సమాజ సేవలోనూ ముందుండాలని ఆకాంక్షించారు.

డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ వృత్తి అత్యంత గొప్ప సేవా రంగమని పేర్కొన్నారు. నూతన దంపతులు తమ వైద్య సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని, కుటుంబ సభ్యుల ఆశయాలను నిలబెట్టాలని ఆకాంక్షించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలు, ఐశ్వర్యం, విజయాలతో నిండి ఉండాలని ఆశీర్వదించారు.

అనంతరం నాయకులు వధూవరుల కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, నూతన దంపతులకు స్మారక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రజా పండరి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంకు లక్ష్మయ్య, కేతావత్ నారాయణ, వడ్ల బ్రహ్మం, గుర్రపు శ్రీనివాస్, ఎన్నారై భుజంగారి భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లు

## సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

## హెల్ప్ డెస్క్ కేంద్రం ఆకస్మిక తనిఖీ



నిజామాబాద్, జూలై 01 : ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్)కు సంబంధించి ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ఒక్కో సర్కిల్ వారీగా ఈ హెల్ప్ డెస్క్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, ఓటర్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కంటేశ్వర్ జోన్-4 కార్యాలయంలో కొనసాగుతున్న హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, వివరాల నమోదు విషయంలో ఓటర్లకు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు. ఓటర్ల వివరాలను ఎలా చెక్ చేస్తున్నారు, ఏయే అంశాలను పరిశీలిస్తున్నారు తదితర వివరాలను హెల్ప్ డెస్క్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకై భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలని సూచించారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి, నిర్ణీత గడువులోపు బూత్ లెవెల్ అధికారులకు అందించాలని సూచించారు. గడువు పొడిగింపు అంశం జిల్లా యంత్రాంగం పరిధిలో లేనందున, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోపు తప్పకుండా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బీ.ఎల్.ఓలకు అందించాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఆగస్టు 5వ తేదీన ప్రచురించబడే ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కోల్పోతారని అన్నారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. బీ.ఎల్.ఓలతో పాటు ఏఈఆర్ఓ లు, ఈ.ఆర్.ఓలను కూడా సంప్రదించవచ్చని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 95శాతం ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయ్యిందని, నిజామాబాద్ నగరంలో 65 శాతం పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి ఓటరు గడువులోపు ఫారంలు పూరించి బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. మ్యాపింగ్ చేసుకోని వారితో పాటు ఇంతకుముందే మ్యాపింగ్ అయిన వారు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలను నింపి బీ.ఎల్.ఓకు అందించాలని సూచించారు. ఆన్లైన్ లో ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా కూడా ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవచ్చని అన్నారు. కాగా, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు సరిగా లేని వారికి సైతం ఈ నెల 24వ తేదీ అనంతరం ఈ.ఆర్.ఓలు నోటీసులు అందించి హియరింగ్ నిర్వహిస్తారని, సంబంధిత ధృవీకరణ పత్రాలు పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

కాగా, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు ఆయా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల నుండి బీ.ఎల్.ఏలు ప్రతి రోజు 50 వరకు ఎన్యూమరేషన్ ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించవచ్చని అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

# జన్నారం ఐటీఐ-ఏటీసీ లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు



జన్నారం, జూలై 1(వుదయం విలేఖరి) ప్రభుత్వ ఐటీఐ -అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ జన్నారంలో నైపుణ్య శిక్షణా కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మోటివేషనల్ స్పీకర్ పి. సంపత్ కుమార్ 'గ్రోత్ మైండ్‌సెట్', డా.రాంప్రసాద్ 'బిజినెస్ మైండ్‌సెట్'పై ప్రసంగించారు.విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలపై అతిథులు ప్రేరణాత్మక సందేశం అందించారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు జీవిత నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై. రమేష్ మాట్లాడుతూ జూలై-2026లో జరగనున్న ఏఐటిటి పరీక్షలకు సమగ్రంగా సిద్ధమై, అనంతరం నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వ ఐటీఐ -ఏటీసీ ప్రిన్సిపాళ్లు నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అనుసంధానంపై అంకితభావంతో పనిచేస్తున్నారు. అందుకే ఇంజినీరింగ్ పట్టభద్రుల కంటే ఐటిఐ – ఏటీసీ విద్యార్థులకు బహుళజాతి సంస్థల్లో వేగంగా ఉ ద్యోగాలు లభిస్తున్నాయి"బి అని తెలిపారు.ఇండస్ట్రీ 4.0, ఆటోమేషన్, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు ఉ న్నాయని చెప్పారు. ఏఐ కారణంగా కొన్ని వైట్ కాలర్ ఉద్యోగాల స్వరూపం మారుతున్నప్పటికీ, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ,తాడ్వాయి,సిరిసిల్ల ఐటిఐ ప్రిన్సిపాల్ లు సురేందర్, సీహెచ్. శ్రీధర్ రాజు,బి.రాములు,అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేసిన యువకుడు



జిన్నారం జులై 1(వుదయం ప్రతినిధి) బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో పెళ్లి పేరుతో ఓ మహిళను మోసం చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. సిఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం... శాలిపేట కాకినాడ స్వస్థలం. మగ్దుమ్ నగర్ జగద్గిరిగుట్టకు చెందిన పులవర్తి దుర్గా సాయిరాం సంతోషా శ్రీనివాస్ (25) అనే యువకుడు ఓ మహిళను పెళ్లి పేరిట మాయమాటలు చెప్పి శారీరకంగా వాడుకున్నాడు. మహిళ నుంచి డబ్బులు కూడా వసూలు చేశాడు. తీరా పెళ్లి చేసుకోవాలని మహిళ నిలదీయగా మోసం చేశాడు. మోసపోయిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి యువకుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# మంత్రి సీతక్కను కలిసిన గడ్డపోతారం కౌన్సిలర్ ఇంద్రసేన



జిన్నారం జులై 1(వుదయం ప్రతినిధి) గడ్డపోతారం మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. గడ్డపోతారం మున్సిపాలిటీలోని సమస్యలతో పాటు మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రికి వివరించారు. మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

# జన్నారం మండలానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హ్యామ్ రోడ్లు మంజూరు



జన్నారం, జూలై 1(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హ్యామ్ పథకం కింద బీటీ రోడ్లు మంజూరయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.మండలంలోని జన్నారం టు బాదంపల్లి రోడ్డు,చింతగూడ రోడ్డు టు లక్ష్మీదేవి టెంపుల్ రోడ్డు,ఆర్‌డబీ రోడ్డు టు రొటీగూడ రోడ్డు లు మంజూరు అయ్యాయి.రోడ్ల మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్సాక్, కార్యదర్శి ముజాఫర్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, నాయకులు సుధాకర్ నాయక్, రాగుల శంకర్, నందు నాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# వన్యప్రాణుల వేటగాళ్లను పట్టించిన డాగ్ హంటర్



జన్నారం,జులై1(వుదయం విలేకరి ) మంచిర్యాల డివిజన్ దేవాపూర్ రేంజ్ సౌత్ బీట్ లో సాంబార్ జింకను హతమార్చిన ఘటనలో మరియు ఆసిఫాబాద్ జిల్లా తీర్యాణి రేంజ్ పరిధిలో సాంబార్ జింకను హతమార్చిన ఘటనలో జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రత్యేక దాడులు నిర్వహించి దేవాపూర్ సౌత్ బీట్ లో సాంబార్ జింక ను హతమార్చిన ముగ్గురిని,తిర్యాణి రేంజ్ పరిధిలో సాంబార్ జింకను వేటాడిన 21 మంది వేటగాల్లలో ఐదుగురిని డాగ్ స్క్వాడ్ పట్టుకోగా వారికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించినట్లు అటవీ అధికారులు తెలిపారు.వన్యప్రాణుల వేటగాళ్లను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన డాగ్ హంటర్ ను, డాగ్ స్క్వాడ్ బీట్ అధికారి అనిల్ కుమార్ ను మంచిర్యాల ఎఫ్ డి పి టి,డిఎఫ్ఓ, జన్నారం ఎఫ్ డి ఓ లు అభినందించారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడిన ,చెట్లను నరికిన అలాంటి అటవీ నేరాలు చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

## నూతన గృహ ప్రవేశం, వివాహ వేడుకల్లో వధూవరులు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు



పెద్దపల్లి, జూలై 1 (వుదయం కరెస్పాండెంట్):మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, ఆయన సతీమణి శైలజ దంపతులు బుధవారం పలువురు శుభకార్యాల్లో పాల్గొని ఆతిథ్య కుటుంబాలను అభినందించారు.హైదరాబాద్‌లోని అన్నోజీగూడలో మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి చెందిన చిగుర్ల రాజు -- అనసూర్య దంపతుల నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని, గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అనంతరం కరీంనగర్‌లోని శుభం గార్డెన్లో మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన తాళ్ల జయచందర్ రెడ్డి కుమార్తె ఆశ్రిత రెడ్డి -- ప్రవీణ్ రెడ్డి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుఖసంతోషాల మధ్య కొనసాగాలని ఆకాంక్షించారు.

# పేదల ఇళ్ల స్థలాలపై ఫారెస్ట్ అధికారుల ఆంక్షలు ఎత్తివేయాలి: భూక్యా జాన్సన్ నాయక్



జన్నారం,జూలై1(వుదయం విలేకరి)జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన సుమారు 150 మంది పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాల్లో ఫారెస్ట్ అధికారులు ఆంక్షలు విధిస్తూ, ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనమని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తీవ్రంగా విమర్శించారు.ఆ గ్రామంలో బుధవారం జాన్సన్ నాయక్ పర్యటించి మాట్లాడారు.అధికారికంగా కేటాయించిన ఇళ్ల స్థలాలపై అనవసర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం అత్యంత బాధాకరమన్నారు. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల ఆశలపై నీళ్లు చల్లే విధంగా ఫారెస్ట్ అధికారుల పేరుతో ఆంక్షలు విధించడం సరికాదని అన్నారు.పేదల సంక్షేమం, సామాజిక న్యాయం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు అదే పేదల హక్కులను కాలరాస్తూ వారి నివాస హక్కును దూరం చేసే చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన సుమారు 150 మంది పేద కుటుంబాలకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఫారెస్ట్ అధికారుల ఆంక్షలను ఎత్తివేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి భారతి, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సులవ జనార్దన్,ఫజల్ ఖాన్,రాములు నాయక్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి







కరీంనగర్ జులై 01 (వుదయం ప్రతినిధి): పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను బుధవారం.. అధికారులతో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించి సకాలంలో పూర్తి చేయిస్తూ నివేదిక సమర్పించాలన్నారు. నాణ్యత పాటిస్తూ గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మాణ పరిసరాలను కలియ తిరుగుతూ సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ -ద్విచక్రవాహనం ఢీఒకరు మృతి



జన్నారం,జూలై1(వుదయం విలేకరి)
ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. జన్నారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పంచెరుపుల శ్రీనివాస్(46) అనే వ్యక్తి బుధవారం పని నిమిత్తం జన్నారం మండల కేంద్రానికి వచ్చి సరుకులు తీసుకొని వెళ్తుండగా మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో మందపల్లి వైపు వెళు_న్న ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ భార్య రజిత మండల కేంద్రంలోని ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తుంది.మృతుడు శ్రీనివాస్ కు భార్య రజిత,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ, జూలై 01 టవుదయం ప్రతినిధిఊ : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన సుధగోని లక్ష్మీ మృతిపట్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నాయకులు జనార్ధన్ రెడ్డి, బాలయ్య గౌడ్, సతీష్ రెడ్డి, సాయి గౌడ్, అనిల్ రెడ్డి, రాకేష్, కొమురయ్య తదితరులు ఉన్నారు

# ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్**



మంథని జూన్ 1 (వుదయం ప్రతినిధి )ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్ కోరారు. బుధవారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు ఎస్ ఐ ఆర్ ఫారాలను అందజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ఎస్ ఐ ఆర్ ఫారాల ద్వారా తమ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని యువతీ యువకులు, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు. ఉప సర్పంచ్ ఎడ్ల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు కన్నూరి సుదర్శన్, కన్నూరి వసుంధర సదానందం. బి ఎల్ ఓ కన్నూరి శ్రీలత, కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శీలం ప్రభాకర్, ఆకుల సురేష్, మిట్ట కొమురయ్య, కొత్త సతీష్. పాల్గొన్నారు

# 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-- తంగళ్లపల్లి మైనారిటీ గురుకులంలో 6 ఖాళీ సీట్లు.**




రాజన్న సిరిసిల్ల, తంగళ్లపల్లి, జూలై 1టవుదయం ప్రతినిధిఊ : తంగళ్లపల్లిలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమా తెలిపారు.పాఠశాలలో ఓసీ--2, ఎస్సీ--3, ఎస్టీ--1 చొప్పున మొత్తం 6 సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. ఉచిత నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు తదితర సౌకర్యాలు కల్పించే గురుకుల విద్యను అభ్యసించాలనుకునే అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, సీట్ల భర్తీ ప్రక్రియపై పూర్తి వివరాల కోసం తంగళ్లపల్లిలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను నేరుగా సంప్రదించాలని ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమా కోరారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది...

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల జులై 01 (వుదయం ప్రతినిధి) మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు బుధవారం కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామంలో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి మంజూరైన నిధుల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి ఆర్థిక స్వావలంబన సాధికారత కోసం ప్రత్యేక ప్రాధాన్యతతో పని చేస్తోందన్నారు గతంలో వైఎస్సార్ ప్రారంభించిన మహిళల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరురాలిగా మారాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా సుమారు 57 వేల కోట్ల రూపాయల రుణాలను అందజేస్తున్నామని ఒక్కో సంఘానికి 20 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు మహిళలు కుటీర పరిశ్రమలు ఆహార పదార్థాల తయారీ పిండి గిర్నీలు కిరాణా దుకాణాలు గిఫ్ట్ ఆర్టికల్స్ అగరబత్తి తయారీ వంటి స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని కోరారు మహిళా సంఘాలకు స్వంత భవనాలు అవసరమనే అంశాన్ని ప్రభుత్వం గుర్తించి తెలంగాణ వ్యాప్తంగా 8,000 మహిళా సంఘాలకు ఒక్కో భవనం నిర్మాణం కోసం 10 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేసిందన్నారు ఈ గ్రామంలోని మూడు మహిళా సంఘాలకు కూడా భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించినట్లు వెల్లడించారు మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి సంఘ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు రైతు సంక్షేమం కోసం రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు గ్రామ అభివృద్ధి విషయానికి వస్తే తెగిపోయిన చెరువు పునర్నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి అంబేద్కర్ భవనం రజక సంఘ భవనం వంటి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు పద్మశాలి భవనం ప్రహరీ గోడ గౌడ సంఘ భవనం ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి వంటి ప్రజలు కోరిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు తాండ్రియల ఎక్స్‌రోడ్ నుంచి సూరంపేట వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై టెండర్లు పూర్తయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు అలాగే ప్రాంతంలోని వంతెనలు కల్వర్టుల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఐదు ఇప్పటికే అమలు చేశామని పెన్షన్ పెంపు అంశాన్ని కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని త్వరలో అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు గతంలో మాదిరిగానే ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని ప్రజా సేవే తన లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి...

**బీఎల్ఓ ల ఇంటింటి ఫారాల పంపిణీ...**

**జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**గ్రామ సభల ద్వారా రీ సర్వే పనులు వేగవంతం చేయాలి...**



జగిత్యాల జులై 01 (వుదయం ప్రతినిధి) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అధికారులను ఆదేశించారు బుధవారం సారంగాపూర్ మండలం పెంబట్ల బీర్ పూర్ మండలం కండ్ల పెల్లి గ్రామాల్లో బీఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా బీఎల్ఓ లు ఓటర్లకు ఫారాల పంపిణీ వివరాల నమోదు అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే రీ సర్వే సందర్భంగా బీర్ పూర్ మండలంలోని నేదునూరు గ్రామంలో భూముల రీ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు ఈకార్యక్రమంలో తహసీల్దార్ సంబంధిత సిబ్బంది బీఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

# వైద్యుల పరిరక్షణ భాధ్యత ప్రజలదే...

**జిల్లా ప్రభుత్వ అస్పత్రి ఇంచార్జి సూపరేండెంట్ విజయ్ రెడ్డి**

**సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు...**




జగిత్యాల జులై 01 (వుదయం ప్రతినిధి) వైద్యుల పరిరక్షణ భాధ్యత ప్రజలదేనని ప్రాణాలు పణంగా పెట్టి సేవాలందిస్తున్నామని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఇంచార్జి సూపరేండెంట్ విజయ్ రెడ్డి అన్నారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి (పాత బస్ స్టాండ్) లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ప్రభుత్వ డాక్టర్లు విజయ్ రెడ్డి వెంకటేష్ ప్రవీణ్ నవీన్ అచ్యుత్ శ్రీపతి ముదసిర్ పద్మ స్వేత లను ప్రయివేటు డాక్టర్స్ మోహన్ రెడ్డి హేమంత్ విక్రమ్ వేణు నితిన్ అమిత్ వేణుగోపాల్ రెడ్డి విశాల్ సురేందర్ ఫణీంద్ర నిర్మల ప్రసాద్ లను మెమంటోలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్బంగా సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ నిస్తారని కరోనా మహ్మమారి నుండి ప్రాణాలు లెక్క చేయక డాక్టర్లు అందించిన సేవలను కొనియాడారు ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టడం హర్షణీయమన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఆర్ఎంపి రాష్ట్ర అధ్యక్షులు రాజ్ గోపాల్ చారి సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రకాష్ రావు ఎండి యాకూబ్ పుప్పాల నర్సింగరావు ప్రభుత్వ అస్పత్రి డాక్టర్లు నర్సింగ్ వైద్య సిబ్బంది సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ టీబీసీ జేఏసీ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకమునకు ఎస్సి విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ...

కోరుట్ల జులై 01 (వుదయం ప్రతినిధి)స్ప్రింగ్ ఇంటేక్ 2026 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించాబడుచున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా షెడ్యూల్డు కులములకు చెందిన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు స్కాలర్షిప్ అందించుటకు నిర్ణయించడమైనది యుఎస్ఎ యుకె ఆస్ట్రేలియా కెనడా సింగాపూర్ జర్మనీ జపాన్ సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కోరియున్నారుకావున అర్హతగల విద్యార్థులు తేది 1 7 2026 నుండి 31 8 2026 వరకు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో అందుబాటులో వుంటుంది కావున విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలతో పాటు వీసా టికెట్ ఫేర్ లను కూడా మంజూరి చేస్తామని ఇట్టి అవకాశమును వినియోగించుకోగలరని తెలియజేశారు విద్యార్థుల అర్హతలు జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సి కులమునకు చెందినా వారై ఉండాలి సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయల కు మించి ఉండకూడదు గ్రాడ్యుయేషన్ లో 60శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి

TOEFL/IELTS/GRE/GMAT లో ఉత్తీర్ణత కలిగి ఉండాలి పాస్ పోర్టు వీసా కలిగి ఉండాలి విదేశీ విశ్వ విద్యాలయం యొక్క అడ్మిషన్ లెటర్ పొంది ఉండాలి ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకమునకు అర్హులు

# బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవ రాజు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్న త పదవులు అధిరోహించాలి**



ధర్మపురి,జూలై1(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ధర్మపురిలో ఘనంగా నిర్వహిం చారు.ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రం,తీర్థప్రసాదాలను అంద జేసి,వేద పండితులు ఆశీర్వచనా లు అందజేశారు.అనంతరం దినేష్ మాట్లాడుతూ బసవరాజు శ్రీనివాస్ నిండు నూరేళ్ల ఆయు రారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయన రాజకీయ ప్రస్థానంలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి, నిరంతరం ప్రజాసేవలో కొనసాగా లని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీ యమని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో స్థానిక బ్రాహ్మణ సంఘం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో లయన్స్ క్లబ్ సమాజ శ్రేయస్సులో వైద్యులు

**ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే వేడుకలు**

**రోగులకు పండ్ల పంపిణీ**



ధర్మపురి,జూలై 01(వుదయం ప్రతినిధి):ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జాతీ య వైద్యుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని వైద్యులను ఘనంగా సన్మానిం చారు. ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న పలువురు సిబ్బం దిని, ప్రత్యేక నిపుణులను క్లబ్ ప్రతిని ధులు శాలువాలు,పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో అనస్థీషియా నిపుణులు డా.రవి,ఆర్.ఎమ్.ఓ డా.రాజు,గైనకాల జిస్ట్ డా.స్వాతి, పీడియాట్రీషియన్లు డా.మానస, డా.నిలోఫర్,జి.డి.ఎమ్.ఓలు డా.ఆఫ్రీన్,డా. రాజ్‌కుమార్,ఈ.ఎన్.టి నిపుణు లు డా.శ్రవణ్ కుమార్,ఆప్టోమెట్రిస్టు డా.ఝాన్సీ,డా.ముదస్సిర్ లను ఘనం గా సన్మానించారు.వైద్యుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభు త్వ ఆసుపత్రిలో ఇన్‌పేషంట్లుగా చికిత్స పొందుతున్న రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్య క్షులు పైడి మారుతి,సెక్రెటరీ జనార్ధన్ సిందే, ట్రెజరర్ అప్పాల లింగన్న,వైద్యు లు డా.రామకృష్ణ,డా.రవి శ్రీనివాస్, డా.సజ్జారావు, క్లబ్ సభ్యులు రాపర్తి నరసయ్య, చుక్క భీమరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# హనుమాజీపేట మాల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



వేములవాడ రూరల్, జూలై 01 టవుదయం ప్రతినిధిఊ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామ మాల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షుడిగా కళ్లెట్ల సురేష్, గౌరవ ఉపాధ్యక్షుడిగా సంకసాల రాజేష్, అధ్యక్షుడిగా సుదమళ్ల ఆనందం, ఉపాధ్యక్షుడిగా ముత్తయ్య, కోశాధికారిగా కళ్లెట్ల నరేష్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సంకసాల శశాంక్, సంకసాల అశోక్, సంకసాల అనిల్, శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తుల ఆహ్వానం...

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్**



పెద్దపల్లి, జూలై 01 (వుదయం ప్రతినిధి) 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.

ఈ పథకం ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ?ఆసక్తి గల అభ్యర్థులు జూలై 01, 2026 నుండి ఆగస్టు 31, 2026 లోపు https://telanganapass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.